వాయిస్ ఆఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
VOICE OF PRAJALU
TGTEL/25/A2649
తెలుగు దినపత్రిక
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
శుక్రవారం, మార్చి 13, 2026
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## నిజామాబాద్ జిల్లాలో ట్రావెల్ బస్సు బోల్తా.. నలుగురి దుర్మరణం




నిజామాబాద్ జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఇందల్వాయి మండలం గన్నారం సమీపంలో వేగంగా వెళ్తున్న ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ దుర్ఘటనలో నలుగురు ప్రయాణికులు అక్కడికక్కడే దుర్మరణం చెందగా, మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులోని ప్రయాణికులు గాఢ నిద్రలో ఉన్నారు. బస్సు ఒక్కసారిగా పల్టీలు కొట్టడంతో ప్రయాణికులు భయంతో కేకలు వేశారు. సమాచారం అందుకున్న ఇందల్వాయి పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. అతివేగం లేదా డ్రైవర్ నిద్రమత్తులోకి జారడమే ప్రమాదానికి ప్రాథమిక కారణంగా పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుల వివరాలు తెలియాల్సి ఉంది.




## ఉస్మానియా విశ్వవిద్యాలయం
# తెలంగాణాకు ఐకాన్
### 1000 కోట్లతో అభివృద్ధికీ రూట్ మ్యాప్

- నిధులు మంజూరు చేయడం అభినందనీయం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి ఉత్తమ్ ప్రత్యేక ధన్యవాదాలు

**హైదరాబాద్ :** ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలంగాణా రాష్ట్రానికి ప్రత్యేక ఐకాన్ గా నిలిచిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాలశాఖామంత్రి కెప్టెన్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

2లో

# దేశంలో గ్యాస్ సంక్షోభం




- కీలక సమావేశం నిర్వహించిన హోంశాఖ
- పరిస్థితులపై అధికారుల సమీక్ష..
- గ్యాస్ కొరతపై విపక్షాల ఆందోళన
- పార్లమెంటు నుంచి బయటకు చేరిన నిరసనలు
- మకరద్వారం ముందు విపక్ష ఎంపిల నిరసన ప్రదర్శన

2లో

## త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధనలో
# పోలీస్ శాఖ పాత్ర కీలకం

- పోలీస్ శాఖలో దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగం
- రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కి రూరల్ అగ్రి రీజియన్ పై దృష్టి
- ప్రీ బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్ :** 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధించడమే లక్ష్యంగా రాష్ట్రం ముందుకు పోతున్న క్రమంలో

2లో

# అభివృద్ధి పనులపై దృష్టి పెట్టండి

గెలిచే వరకే రాజకీయాలు.. తరవాత అభివృద్ధి

ప్రజాప్రతినిధులకు మంత్రి పొంగులేటి హితవు



# గ్యాస్ కొరతతో హోటళ్లు మూత

- హాస్టళ్ల పరిస్థితి మరింత దారుణం
- ఆర్టీసీ క్రాస్‌రోడ్ బావర్చి మూసివేత
- ప్యారడైజ్ హోటల్ కూడా అదే దుస్థితి
- బ్లాక్ విక్రయాలపై కఠిన చర్యలు తప్పవన్న అధికారులు

5లో

# హార్మోజ్ జలసంధి మూసే ఉంచుతాం

- అమెరికాపై ప్రతీకార దాడులు ఆగవు
- పొరుగుదేశాలు అమెరికా స్థావరాలు మూసేయాలి
- ఇరాన్ కొత్తనేత మొజ్తబా ఖమేనీ తొలి ప్రకటన
- ప్రసారం చేసిన ఇరాన్ టెలివిజన్
- యుద్ధ డిమాండ్లను అంగీకరించాల్సిందే
- అప్పుడే యుద్ధ విరమణకు అంగీకరిస్తాం
- ఇరాన్ విషయంలో దుందుడుకు చర్యలు అంగీకరించం
- ప్రపంచానికి తేల్చిచెప్పిన ఇరాన్ నాయకత్వం
- పరస్పరదాడులతో కొనసాగుతున్న ఉద్రిక్తతలు
- రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి
- మరిన్ని దాడులు చేస్తామంటూ ట్రంప్ హెచ్చరికలు







**టెహ్రాన్ :** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చిన వేళ ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ సంచలన ప్రకటన విడుదల చేశారు. హోర్ముజ్ జలసంధిని మూసే ఉంచుతామని అన్నారు. హోర్ముజ్ జలసంధి మూసివేతను తన తండ్రి అయతొల్లా అల్ ఖమేనీ హత్యకు ప్రతీకారంగా అమెరికా-ఇజ్రాయెల్‌పై ఒత్తిడి పెంచే చర్యగా అభివర్ణించారు. ఆయన ప్రకటనను ఇరాన్ టెలివిజన్ ప్రసారం చేసింది. మొజ్తాబా మాత్రం కెమెరా ముందుకు రాలేదు. ఇరాన్ సుప్రీం నేతగా ఎన్నికైన తర్వాత ఆయన అధికారిక ప్రకటన విడుదల చేయడం ఇదే మొదటిసారి. మధ్యప్రాచ్యంలో శత్రులక్ష్యాలపై దాడులు (మిగతా 2వ పేజీలో)



# 14నుంచి పదోతరగతి పరీక్షలు

- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- సకాలంలో సెంటర్లకు చేరుకోవాలని సూచన
- ఐదు నిముషాల ఆలస్యానికి అనుమతి

హైదరాబాద్: పదో తరగతి వార్షిక పరీక్షలు ఈ నెల 14 నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ మేరకు అధికారులు సకల ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్షలు శనివారం ప్రారంభమై..

(మిగతా 2వ పేజీలో)

# హైదరాబాద్‌లో నెట్‌ఫ్లిక్స్ స్టూడియో

- కోకాపేటలో అల్లు సినిమాస్ మల్టీప్లెక్స్
- లాంఛనంగా ప్రారంభించిన సిఎం రేవంత్
- హాజరైన సినీ, రాజకీయ దిగ్గజనేతలు
- ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి
- ఫ్యూచర్‌సిటీలో ఏర్పాటుకు భూమి కేటాయిస్తామని ప్రకటన



2లో



# పెరుగుతున్న ఎండల తీవ్రత

జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు

**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మరింత వేడెక్కిస్తున్నాయి.

(మిగతా 2వ పేజీలో)

# హార్మోజ్ జలసంధి మూసే ఉంచుతాం

కొనసాగిస్తామని కూడా మొజ్తాబా హెచ్చరించారు. అమెరికా స్థావరాలను మూసివేయాలని ఆయా దేశాలకు పిలుపునిచ్చారు. లేనిపక్షంలో దాడులు కొనసాగుతాయని హెచ్చరించారు. అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ ప్రజలు చిందించిన రక్తం, ముఖ్యంగా మినాబ్‌లో జరిగిన పాఠశాల బాంబు దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల త్యాగాలకు ప్రతీకారం తీర్చుకునే విషయంలో వెనుకంజ వేసేది లేదన్నారు. యుద్ధంలో శత్రువులు కలిగించిన నష్టానికి ఇరాన్ పరిహారం కోరుతోందని మొజ్తాబా అన్నారు. పరిహారం చెల్లించని పక్షంలో అంతే మొత్తాన్ని వాళ్ల ఆస్తుల నుంచి తీసుకుంటుందని, అది సాధ్యం కాకుంటే అంతే మొత్తంలో ఆస్తులకు నష్టం కలిగిస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుత కష్టకాలంలో దేశంలోని ప్రజలు, సంస్థలు కలిసికట్టుగా ఉండాలని, అమెరికా చెబుతున్న అబద్ధాలను తిప్పికొట్టాలని, జాతీయ సమైక్యతను చాటుకోవాలని కోరారు. ఇరాన్ అమరవీరుల ప్రతీకారం తీర్చుకుంటామని మెజ్తాబా ఖమేనీ ప్రతిజ్ఞ చేశారు. ఈ ప్రాంతంలోని అమెరికా స్థావరాలను మూసివేయాలని పిలుపునిచ్చారు.గల్ఫ్ ప్రాంతంలో కొనసాగుతున్న సంఘర్షణ నేపథ్యంలో అమెరికా, హార్మూజ్ జలసంధిపై కఠినమైన వైఖరిని ప్రస్తావించారు. 'ఈ ప్రాంతంలోని అన్ని అమెరికా స్థావరాలను వెంటనే మూసివేయాలి, లేకపోతే వాటిపై దాడి కొనసాగుతుంది' అని హెచ్చరించారు. కాగా, దాడుల్లో గాయపడి ఇప్పటి వరకు బయటకు కనిపించని సుప్రీం లీడర్ మోజ్తాబా ఖమేనీ ప్రకటనను ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్‌లో ఒక ప్రెజెంటర్ వినిపించారు. హార్మూజ్ జలసంధి మూసివేత కొనసాగించాలని ఒక లెవరేజ్ సాధనంగా అది ఉండాలని ఆయన అన్నారు. పొరుగు దేశాల పట్ల ఇరాన్ విధానం సహకారంగా ఉంటుందని చెప్పడానికి ప్రయత్నించారు. 'ప్రాంతీయ దేశాలతో స్నేహపూర్వక

సంబంధాలకు ఇరాన్ మద్దతు ఇస్తుంది. కానీ అమెరికన్ దళాలకు ఆతిథ్యం ఇవ్వకుండా వారిని హెచ్చరిస్తుంది' అని పేర్కొన్నారు.మరోవైపు ఇరానియన్ల రక్తానికి ప్రతీకారం తీర్చుకోవడానికి తాము వెనుకాడబోమని మోజ్తాబా ఖమేనీ స్పష్టం చేశారు. స్కూల్‌పై క్షిపణి దాడిలో సుమారు 110 మంది పిల్లలతో సహా168 మంది మరణించిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ పోరాటాన్ని ఆయన ప్రశంసించారు. అలాగే లెబనాన్, ఇరాక్, యెమెన్‌తో సహా ఈ ప్రాంతంలోని మిత్ర సాయుధ సమూహాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో



ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ హతమయ్యారు. ఈ దాడుల్లో గాయపడిన ఆయన కుమారుడైన మోజ్తాబా ఖమేనీ తన తండ్రి అధికారాన్ని దక్కించుకున్నారు. రెండు దేశాలపై విరుచుకుపడుతోంది. అరబ్ దేశాలలోని అమెరికా ఎయిర్‌బేస్‌లపై దాడులు చేస్తోంది. యుద్ధం కారణంగా ప్రపంచ దేశాలు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆయిల్, గ్యాస్ ఎరువుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక ప్రకటన చేశారు. యుద్ధానికి ముగింపు పలకాలంటే తమ షరతులకు అంగీకరించాల్సిందేనని తేల్చి చెప్పారు. భవిష్యత్‌లోనూ తమ దేశంపై ఎవరూ దాడులు చేయకూడదని అన్నారు. తమ న్యాయపర హక్కులను ప్రపంచం గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. పశ్చిమాసియాలో శాంతి, భద్రతలకు ఇరాన్ కట్టుబడి ఉందన్నారు. అయితే, ఇరాన్ భద్రతకు గ్యారెంటీ ఇస్తేనే యుద్ధం ఆపుతామని చెప్పారు. రష్యా అధ్యక్షుడు పుతిన్, పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌తో ఫోన్‌లో మాట్లాడినపుడు కూడా ఇదే విషయం చెప్పామని అన్నారు. ఈ క్రమంలో పశ్చిమాసియా లో ఉద్రిక్తతలు నానాటికీ పెరుగుతున్నాయి. ముఖ్యంగా అమెరికా, దాని మిత్ర దేశాల నౌకలపై ఇరాన్ దాడులు తీవ్రమవుతున్నాయి. తాజాగా ఇరాక్ ప్రాదేశిక జలాల్లో రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి జరిగింది. ఈ ఘటనలో ఓ భారతీయుడు మృతిచెందడం గమనార్హం. పర్షియన్ గల్ఫ్‌లో ఇరాక్ తీరం సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. దాడికి గురైన నౌకలను అమెరికాకు చెందిన సేఫ్‌సీ విష్ణు, గ్రీస్‌కు చెందిన జెఫిరోస్‌గా గుర్తించారు. సేఫ్‌సీ విష్ణు నౌక మార్షల్ ఐలాండ్స్ జెండాతో ఉండగా.. జెఫిరోస్‌పై మాల్టా జెండా ఉంది. ఈ నౌకలు తీరంలో చమురు సేకరిస్తుండగా పేలుడు పదార్థాలతో ఉన్న 'సూసైడ్ బోటు' వీటిని ఢీకొట్టినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దీంతో భారీగా పేలుడు సంభవించి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో రెండు నౌకల్లో ఉన్న 38 మంది సిబ్బందిని రెస్క్యూ టీం సభ్యులు కాపాడారు. ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. మృతుడిని భారతీయుడిగా గుర్తించారు. అయితే, అతడి పూర్తి వివరాలు మాత్రం తెలియరాలేదు. ఈ దాడి తమ పనేనని ఇరాన్ (ఎసజీని) ప్రకటించింది. ఈ మేరకు తమ అధికారిక మీడియాలో వెల్లడించింది. ఫిబ్రవరి 28న పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి పర్షియన్ గల్ఫ్, హర్మూజ్ జలసంధి మార్గంలో ప్రయాణించే చమురు నౌకలపై దాడులు జరుగుతున్న సంగతి తెలిసిందే. బుధవారం కూడా మూడు కమర్షియల్ నౌకలపై డ్రోన్ దాడులు జరిగాయి. వీటిల్లో ఓ నౌక థాయ్ జెండాతో భారత్‌కు వస్తుండగా.. యూఏఈ తీరంలో దాడి జరిగింది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబాకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం ప్రకారం.. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ అమెరికా డిమాండ్లకు ఒప్పుకోవా లని ట్రంప్ స్పష్టం చేశారు. న్యూక్లియర్ వెపన్స్ ప్రోగ్రామ్‌ను ఇరాన్ పూర్తిగా ఆపేయాలన్నారు.

## అభివృద్ధి పనులపై దృష్టి పెట్టండి

ఖమ్మం: ప్రజాప్రతినిధులు అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఎన్నికల వరకే రాజకీయాలని.. ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రతి ఒక్కరూ ప్రజలకు మంచి చేసే ప్రజా ప్రతినిధులేనని పేర్కొన్నారు. మంచి కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. గురువారం ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక శిక్షణా కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.తమ ప్రభుత్వం 6 తేదీ నుంచి 99 రోజుల పాటు ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక రూపొందించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సర్పంచ్‌గా ఆ వ్యక్తి ఉంటే గ్రామం అభివృద్ధి జరిగిందని చెప్పుకునేలా పని చేయాలని దిశానిర్దేశర చేశారు. అధికారులు కలెక్టర్, పోలీస్ కమిషనర్‌లు వారు ఉన్నప్పుడు మంచి పనులు జరిగాయని ప్రజలు చెప్పుకోవాలన్నారు. ఓట్లు వేసిన ప్రజలకు మంచి చేయాల్సిన బాధ్యత, ఆయా ప్రాంతాలను అభివృద్ధి చేసే బాధ్యత మనపై ఉందని చెప్పుకొచ్చారు. గ్రామ పంచాయతీ వ్యవస్థ వచ్చిన తర్వాత ఇంత పెద్ద మొత్తంలో నిధులు వచ్చిన దాఖలాలు లేవని తెలిపారు. మార్చి 31వ తేదీ లోపు అభివృద్ధి పనుల కోసం నిధులు మళ్లీ వస్తాయని.. వచ్చిన నిధులను ప్రణాళికబద్ధంగా, ప్రజలకు ఉపయోగపడేలాగా వినియోగించాలని మార్గనిర్దేశర చేశారు. సర్పంచ్‌లకు మునుపే ట్రైనింగ్ ఇచ్చారని, వారి విధులు ఏంటి, మీరు ఎలా పని చేయాలనే విషయాలు ఇప్పటికే అర్థమై ఉంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వేసవిలో తాగునీరు సమస్య లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు పని చేయాలని ఆదేశించారు. ఏ గ్రామ పంచాయతీకి అత్యధిక నిధులు వచ్చాయో ఆ నిధులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వాలని సూచించారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య భాగస్వామ్యం అయ్యేలా పని చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దిశానిర్దేశర చేశారు.

## హైదరాబాద్‌లో నెట్‌ఫ్లిక్స్ స్టూడియో

హైదరాబాద్: నెట్‌ఫ్లిక్స్‌ను హైదరాబాద్‌కు ఆహ్వానిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ అన్ని అవకాశాలను కల్పిస్తుందని, తమ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని చెప్పారు. హైటెక్‌సిటీలోని నెట్‌ఫ్లిక్స్‌కు చెందిన ఐలైన్ స్టూడియోస్ కార్యాలయాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాల్యం నుంచే తనకు సినిమాలు అంటే ఇష్టం ఇష్టమన్నారు. నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్‌కు వచ్చిందంటే హాలీవుడ్ నగరానికి వచ్చినట్లే అని సీఎం వ్యాఖ్యానించారు. నెట్‌ఫ్లిక్స్‌తో తన కల నిజం కాబోతోందని వ్యాఖ్యానించారు. నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్ విస్తరణకు తమ ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఫోర్త్‌సిటీని నిర్మిస్తున్నామని.. నెట్‌ఫ్లిక్స్ విస్తరణకు కావాల్సిన భూమిని ఫ్యూచర్ సిటీలో ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. నెట్‌ఫ్లిక్స్ కార్పొరేట్ ఆఫీస్‌ను ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమానికి పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి డి. శ్రీధర్‌బాబు, సినీనటుడు రానా దగ్గుబాటి, నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్ సీఈఓ జెఫ్ షాపిరో, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. తనకు సినిమాలపైన ఆసక్తి ఉందని.. తన బాల్యం నుంచి ఇప్పటి వరకు చిత్రరంగంలో అనేక మార్పులు వచ్చాయని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. బాహుబలి, కల్కి, ఆర్‌ఆర్‌ఆర్, అరుంధతి వంటి అత్యున్నత సాంకేతికతతో కూడిన సినిమాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. చెన్నైలో ఉన్న తెలుగు సినిమా రంగాన్ని నందమూరి తారక రామారావు , అక్కినేని నాగేశ్వరరావు హైదరాబాద్‌కు తీసుకువచ్చారని గుర్తుచేశారు. నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్ వచ్చిందంటే హాలీవుడ్ వచ్చినట్లేనని పేర్కొన్నారు. తమ దృష్టి హాలీవుడ్‌పైనేనని తాను గతంలోనే చెప్పానని ప్రస్తావించారు. ప్రపంచంలోని 500 పెద్ద కంపెనీలను తెలంగాణకు తీసుకురావడానికి తాము ప్రయత్నం చేస్తున్నామని వివరించారు.

## త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధనలో పోలీస్ శాఖ పాత్ర కీలకం

ఈ లక్ష్యసాధనలో పోలీస్ శాఖ పాత్ర కీలకమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మొదట హోంశాఖ తదుపరి మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబుతో కలిసి పరిశ్రమలు, ఐటీ శాఖల ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం పలు సూచనలు చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద సంఖ్యలో పెట్టుబడిదారులు వస్తున్న నేపథ్యంలో శాంతిభద్రతలు కీలకం అన్నారు. ఈ అంశంలో ఏ చిన్న పొరపాటుకు హోంశాఖ అధికారులు, సిబ్బంది అవకాశం ఇవ్వరాదని, ప్రతి కదలిక మీ కనుసన్నల్లో ఉండాలని సూచించారు. విధుల నిర్వహణ క్రమంలో హోంశాఖకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. హైదరాబాద్ నగరం ప్రపంచంలో మేటి నగరంగా ఎదుగుతున్న క్రమంలో వేగంగా పలు సంస్కరణలు చేపడుతున్నామని ఇందులో భాగంగా పోలీస్ శాఖలో దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచాలని సూచించారు. అదేవిధంగా నేర నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర గణనీయంగా ఉంటుంది ఈ నేపథ్యంలో రాష్ట్రంలో సీసీ కెమెరాల వినియోగాన్ని పెద్ద సంఖ్యలో చేపట్టాలని, అవసరమైన చోట మరమ్మతులు చేపట్టాలని చిన్న కదలికను సైతం వేను వెంటనే గుర్తించి నిఘాను పటిష్టం చేసేందుకు సీసీ కెమెరాల వినియోగాన్ని పెంచాలని అందుకు అవసరమైన సహకారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. 2047 త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా లక్ష సాధనలో పబ్లిక్, ప్రైవేట్ మోడల్ అనివార్యమని ఆ విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలని పరిశ్రమల శాఖ అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు.

## ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలంగాణాకు ఐకాన్

(మొదటి పేజీ తరువాయి)

1917 లో స్థాపించిన ఈ విశ్వవిద్యాలయం తెలంగాణా రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిందన్నారు.అందుకు కొనసాగింపుగా 1929 లో విశ్వవిద్యాలయం సౌజన్యంతో ప్రారంభం అయిన ఇంజినీరింగ్ కళాశాల యావత్ భారతదేశంలోనే అత్యంత ప్రాశస్త్యమైన కళాశాలలలో ఆరవ స్థానంలో నిలిచిందని ఆయన చెప్పారు. అంతటి ప్రఖ్యాతి గాంచిన విశ్వవిద్యాలయం అభివృద్ధికీ ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందించడమే కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకంగా 1,000 కోట్లు నిధులు మంజూరు చేయడం అభినందనీయమని ఆయన ప్రశంసించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం చరిత్రలోనే ఇంత పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం చారిత్రాత్మక ఘట్టంగా ఆయన అభివర్ణించారు.అంతర్జాతీయ స్థాయిలో ఈ విశ్వవిద్యాలయాన్ని తీర్చిదిద్దాలి అన్నదే ప్రభుత్వ సంకల్పం అని అందుకనుగుణంగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించినట్లు ఆయన వెల్లడించారు. విశ్వవిద్యాలయంలో అవసరమైన అధ్యాపకుల భర్తీ విషయాన్ని ఆయన ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డితో చర్చించి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఇక్కడి నుండి ఎంతో మేధో సంపద ఉత్పత్తి అయిందని ఆ మేధస్సు ప్రపంచ స్థాయిలో అభివృద్ధికి దోహద పడుతుందన్నారు. సిలికాన్ వ్యాలీలో పనిచేస్తున్న మెజారిటీ ఇంజినీర్లు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండే ఎదిగిన వారు అని,అంతే గాకుండా గల్లీ నుండి డిల్లో స్థాయికి ఎదిగిన నేతలు,క్రీడాకారులు,ఉన్నత పదవులు చేపట్టిన వారి అడుగులు ఇక్కడి నుండే మొదలు అయ్యాయని ఆయన చెప్పారు. అటువంటి విశ్వవిద్యాలయం తెలంగాణా రాష్ట్ర ఉద్యమంలో అగ్రభాగాన నిలుచోవడమే కాకుండా విద్యార్థులు చేసిన త్యాగాలు ఇక్కడ ప్రస్తావనర్హమే అని భావిస్తున్నానని ఆయన చెప్పారు. ఇక్కడ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలలో కుడా భాగస్వామ్యం కావాలని ఆయన ఉద్బోధించారు. ఇంజినీరింగ్ విభాగం గురుంచి ఆయన ప్రస్తావిస్తూ తెలంగాణా రాష్ట్ర అభివృద్ధిలో ఇంజినీరింగ్ విభాగం ముఖ్య భూమిక పోషిస్తుందని ఆయన చెప్పారు. నిజాంసాగర్, నాగార్జునసాగర్, శ్రీశైలం వంటి భారీ ప్రాజెక్టులతో పాటు ఎస్.ఎల్.బి.సి, దేవాదుల వంటి ఆధునిక ప్రాజెక్టులు ఇంజినీరింగ్ ప్రతిభకు అద్దం పడుతున్నాయన్నారు. సివిల్ ఇంజినీరింగ్ విభాగము విద్యార్థులకు ప్రాక్టికల్స్ పాఠాలుగా ఉపయోగ పడుతాయని ఆయన చెప్పారు. భవిష్యత్లో స్థిరమైన అభివృద్ధి,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, జలవనరుల సమగ్ర నిర్వహణ తో పాటు చెక్ డ్యామ్ ల పునరుద్ధరణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇంజినీర్లు ప్రాజెక్టుల నిర్మాణాలకు మాత్రమే పరిమితం కాకుండా వాటి భద్రత,నిర్వహణ బాద్యతలు కుడా ఇంజినీర్లకు ఉంటాయన్నారు.

## 14నుంచి పదోతరగతి పరీక్షలు

ఏప్రిల్ 16వ తేదీ వరకు జరుగుతాయి. ఉదయం 9.30 గంటలకు పరీక్షలు ప్రారంభం అవుతాయి. సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. అయితే పరీక్షలకు ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతిస్తారు. ఆ తర్వాత వచ్చే వారిని అస్సలు అనుమతించబోరు. అంటే ఉదయం 9:35 గంటల తర్వాత వచ్చే విద్యార్థులను పరీక్షకు అనుమతించబోరు. విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 సెంటర్లు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ బడుల్లో 1,582 సెంటర్లు, ప్రైవేట్ బడుల్లో 1,094 సెంటర్లు ఏర్పాటు చేశారు. ఈ సారి 5,17,727 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారు. పరీక్షల సందర్భంగా సెల్‌ఫోన్ల వినియోగంపై అధికారులు కఠిన ఆంక్షలు విధించారు. పరీక్ష కేంద్రాలను 'నో సెల్‌ఫోన్' జోన్లుగా ప్రకటించారు. పరీక్ష సిబ్బంది, స్కాడ్ సహా ఇతర అధికారులందరికీ ఈ నిబంధనలు వర్తిస్తాయి. తనిఖీలకు వచ్చే అధికారులు సైతం సెల్‌ఫోన్లు తీసుకెళ్లరాదు. వీరు తమ సెల్‌ఫోన్లను గది బయటే పెట్టాల్సి ఉంటుంది. ఎవరొచ్చినా తనిఖీలు చేసిన తర్వాతే లోపలికి అనుమతిస్తారు. ఒకవేళ ఎవరైనా ఈ నిబంధనలు ఉల్లంఘించి సెల్‌ఫోన్లతో విధులకు హాజరైతే వారిని సస్పెండ్‌చేస్తారు. పేపర్ లీకేజీలకు పాల్పడితే ఉద్యోగం నుంచి తొలగిస్తారు. పరీక్షలు జరుగుతుండగానే మూల్యాంకనం కూడా ప్రారంభం అవుతంది. ఈ నెల 14 నుంచి పదో తరగతి పరీక్షలు జరుగనుండగా, ఏప్రిల్ 1 నుంచి జవాబపత్రాల మూల్యాంకనం జరుగనున్నది.

## దేశంలో గ్యాస్ సంక్షోభం

న్యూఢిల్లీ,మార్చి12 : పశ్చిమాసియా సంక్షోభ నేపథ్యంలో దేశంలో వంటగ్యాసు (ఎల్‌పీజీ) ఏజెన్సీల వద్ద ప్రజలు బారులు తీరుతున్నారు. ముఖ్యంగా వాణిజ్య సిలిండర్లను నల్లబజారులో కొనాల్సిన పరిస్థితి తలెత్తింది. నల్లబజారులో గ్యాస్ విక్రయాలను అరికట్టేందుకు చర్యలు చేపట్టినట్టు కేంద్రం ప్రకటించింది. ఎల్పీజీ సిలిండర్ల బుకింగ్ వ్యవధిని 21 రోజుల నుంచి 25 రోజులకు పెంచింది. వాణిజ్య సిలిండర్ల సరఫరాను సమీక్షించేందుకు చమురు మంత్రిత్వశాఖ ఓ కమిటీని ఏర్పాటుచేసింది. బుక్ చేసిన రెండున్నర రోజుల వ్యవధిలో గృహ వినియోగదారులకు సిలిండర్ అందజేసే విధానాన్ని కొనసాగిస్తున్నా మని తెలిపింది. వంటగ్యాసు సమస్యపై కేంద్ర ప్రభుత్వం హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ అధ్యక్షతన కీలక సమావేశం నిర్వహించింది. గృహ వినియోగదారులకే అత్యధిక ప్రాధాన్యం ఇచ్చేలా చూడాలంది. ముంబయి, దిల్లీ, బెంగళూరు సహా దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో హోటళ్లు, రెస్టారెంట్లు 'తాత్కాలికంగా' మూతబడటం ప్రారంభమైంది. దేశంలో చమురు, ఎల్పీజీ నిల్వలు సరిపడా ఉన్నాయని కేంద్రం చెబుతున్నప్పటికీ.. పలు ప్రాంతాల్లో కొరత ఆందోళన కలిగిస్తోంది. హోటళ్లు ప్రత్యామ్నాయ ఇంధనంపై దృష్టి సారిస్తున్నాయి. ఆలయాలు, మఠాలపై సైతం వంటగ్యాసు కొరత ప్రభావం కనిపిస్తోంది. అయోధ్యలోని ప్రసిద్ధ అమావా ఆలయంలో 'రామ్ రసోయీ' అన్నదాన కేంద్రాన్ని తాత్కాలికంగా మూసివేశారు. మైక్రోవేవ్ అవెన్‌లు, ఇండక్షన్ ప్లేట్ల వాడకం ప్రారంభించాలని ఐఆర్‌సీటీసీ పశ్చిమ జోన్‌లోని కేటరింగ్ యూనిట్లను ఆదేశించింది. 'మోడీజి -ఎల్పిజి' అంటూ ప్రతిపక్షాలు గురువారం పార్లమెంటు ఎదుట ఆందోళన చేపట్టారు. కమరిషయల్ ఎల్పిజి సిలిండర్ల కొరతపై మోడీ ప్రభుత్వం సమాధానమివ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, డిఎంకె, టిఎంసి, ఎసి సహా పలువురు ఎంపిలు మకరద్వారం ఎదుట ఆందోళన చేపట్టారు. 'నామ్ నరేందర్, కామ్ సరెండర్', 'మోడీజి, ఎల్పిజి' అంటూ నినాదాలు చేశారు. ప్రియాంక వాద్రా గాంధీ సహా పలువురు మహిళా ఎంపిలు ఇటుకల పొయ్యిలను ప్రదర్శించారు.

## పెరుగుతున్న ఎండల తీవ్రత

ఉదయం 8 గంటలకే సూరీడు సుర్రుమంటున్నాడు. రాయలసీమ, గోదావరి జిల్లాల్లో ఎండలు తీవ్రం అవుతున్నాయి. తెలంగాణతో పాటు హైదరాబాద్ నగరంలో కూడా ఎండలు దంచికొడుతున్నాయి. భానుడి భగభగలతో నగర ప్రజలు విలవిల్లాడుతున్నారు. ప్రస్తుతం 40-42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వేసవి ప్రారంభంలోనే ఇలా ఉంటే.. ముందు ముందు పరిస్థితి ఏ విధంగా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. ఏప్రిల్, మే నెలల్లో ఎండల తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో చిన్నపిల్లల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని, బయటికి రాకుండా చూసుకోవాలి. రోజుకు తప్పని సరిగా నాలుగు లీటర్ల నీరు తాగితే డీహైడ్రేషన్ నుంచి బయట పడవచ్చు. పిల్లలపై ఎండ ప్రభావం పడకుండా పలుచని నూలు వస్త్రాలు ధరింపజేయాలి.ఉదయం 9 గంటలకే ఎండ వేడిమి అధికం కావడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. అతి ముఖ్యమైన పని ఉంటేనే బయటకు వస్తున్నారు.

# ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మెడికవర్ ఆసుపత్రిని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## భారతదేశంలో మెడికవర్ 25వ ఆసుపత్రి ప్రారంభం



శేరిలింగంపల్లి, మార్చి 12 (వాయిస్ టుడే): అనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి హైదరాబాద్‌లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, హైదరాబాద్ లో నూతనంగా నిర్మించిన మెడికవర్ ఆసుపత్రులు ను బుధవారం ప్రారంభించారు. ఈ ఆసుపత్రి ప్రారంభంతో భారత్‌లో మెడికవర్ ఆసుపత్రుల సంఖ్య 25కు చేరింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ కుమార్ యాదవ్, ముఖ్యమంత్రికి ప్రధాన సలహాదారు వేమ్ నరేందర్ రెడ్డి తదితరులు, మెడికవర్ ఆసుపత్రుల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దేశంలోనే అత్యంత ఎత్తైన ఆసుపత్రి భవనాలలో ఒకటిగా నిర్మించిన ఈ నూతన ఆసుపత్రి అత్యాధునిక సదుపాయాలతో రూపొందించబడింది. 550 పడకల సామర్థ్యంతో పలు ప్రత్యేక వైద్య విభాగాలలో సమగ్ర వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉంది.

ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఈ ఆసుపత్రి ప్రారంభంతో మెడికవర్ ఆసుపత్రులు దేశవ్యాప్తంగా తమ సేవలను మరింత విస్తరించాయి. ఈ ఆసుపత్రిలో ముఖ్యంగా 5 సెకన్లలో గుండె స్కాన్ పూర్తి చేసే అత్యాధునిక హార్ట్ స్కానింగ్ టెక్నాలజీని తొలిసారిగా తెలుగు రాష్ట్రాల్లో ప్రవేశపెట్టారు. అదేవిధంగా 640–స్లైస్ సీటీ స్కాన్ సాంకేతికతను ఏర్పాటు చేసి మరింత స్పష్టమైన చిత్రీకరణతో వేగవంతమైన మరియు ఖచ్చితమైన నిర్ధారణకు అవకాశం కల్పించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్ దేశంలో ప్రముఖ హెల్త్‌కేర్ హబ్‌గా అభివృద్ధి చెందుతోందని అన్నారు. అత్యాధునిక వైద్య సాంకేతికతతో కూడిన ఆసుపత్రుల స్థాపన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి ఉందన్నారు. ఇటువంటి ఆధునిక వైద్య సదుపాయాలు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడంలో ఎంతో సహాయపడతాయని పేర్కొన్నారు. మెడికవర్ ఆసుపత్రుల ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ జి. అనిల్ కృష్ణ మాట్లాడుతూ, హైదరాబాద్ ప్రజలకు ప్రపంచ స్థాయి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ ఆసుపత్రిని ప్రారంభించామని తెలిపారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. ఎ. శరత్ రెడ్డి మాట్లాడుతూ, 640–స్లైస్ సీటీ స్కాన్ మరియు వేగవంతమైన హార్ట్ స్కానింగ్ వంటి ఆధునిక సాంకేతికతలతో ఖచ్చితమైన నిర్ధారణ చేసి రోగులకు సమయానికి చికిత్స అందించగలమన్నారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి. హరి కృష్ణ మాట్లాడుతూ, హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా మారుతున్న నేపథ్యంలో ప్రపంచ స్థాయి వైద్య సేవల అవసరం పెరుగుతోందని, ఆ అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ఆసుపత్రిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డైరెక్టర్ డా. ఎ.ఆర్. కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు, ఆధునిక వైద్య పరికరాలు మరియు సమగ్ర వైద్య విధానాలతో ఈ ఆసుపత్రి రోగులకు వేగవంతమైన మరియు సమర్థవంతమైన చికిత్స అందించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు.



## ఆర్‌సీసీ పైప్‌లైన్‌తో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం: రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి, మార్చి 12(వాయిస్ టుడే): డివిజన్‌లో భూగర్భ డ్రైనేజీ సమస్యలను పూర్తిగా పరిష్కరించడమే లక్ష్యంగా పనులు చేపడుతున్నామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపినగర్, నెహ్రూనగర్ ప్రాంతాల్లో కొనసాగుతున్న డ్రైనేజీ పైప్‌లైన్ పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, డివిజన్‌లోని పలు కాలనీల ప్రజల నుంచి వచ్చిన వినతులు మరియు స్థానికంగా గుర్తించిన సమస్యలను పరిగణలోకి తీసుకుని అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రత్యేకంగా తరచూ డ్రైనేజీ నీరు పొంగిపొర్లుతున్న ప్రాంతాలకు ప్రాధాన్యతనిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేస్తామని చెప్పారు. గతంలో ఏర్పాటు చేసిన ఓపెన్ నాలాల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, వాటి స్థానంలో ఆర్‌సీసీ పైప్‌లైన్ ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. కాలనీలు, బస్తీలలో మౌలిక వసతులకు ప్రాధాన్యతనిస్తూ వాటిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి సమస్యలేని ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డిజిఎం శ్రీహరి, మాజీ కౌన్సిలర్ రాజేశ్వర్మ, సీనియర్ నాయకులు యాదా గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, దేవులపల్లి శ్రీకాంత్, గఫూర్, రవీందర్, సుధాకర్ రెడ్డి, సత్యనారాయణ, నరసింహ, మహేందర్ సింగ్, దస్తగిర్, బబ్లు, సాయి, అలీం, రాంచందర్, శివ, వెంకటయ్య, హరీష్, సలీం, ఉమా, సాయికిరణ్, విజయ్, వెంకట్, నాందేవ్, సాయికిరన్ గౌడ్, సంతోష్ గౌడ్, శ్రీనివాస్, ప్రసాద్, మహిళలు గిరిజ, శాంత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వి. జగదీశ్వర్ గౌడ్ నేతృత్వంలో ముస్లిం కుటుంబాల కోసం రంజాన్ తోఫా పంపిణీ




శేరిలింగంపల్లి, మార్చి 12(వాయిస్ టుడే): పవిత్రమైన రంజాన్ మాసం మనకు సహనం, సహకారం, దాతృత్వం మరియు మానవతా విలువలను నేర్పించే మహత్తరమైన కాలమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఈ పవిత్ర సమయంలో అవసరమైన వారికి సహాయం చేయడం మన సమాజం యొక్క గొప్ప సంప్రదాయం అని తెలిపారు. గురువారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని నవభారత్ నగర్ బస్తీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున నిర్వహించిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన పాల్గొని ప్రజలకు బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు. రంజాన్ తోఫా పంపిణీ ద్వారా పేద మరియు మధ్యతరగతి ముస్లిం కుటుంబాలకు చిన్న సహాయం అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలి, ప్రతి ఇంటిలో ఆనందం నిండాలి అన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా రంజాన్ వంటి పవిత్ర సమయంలో ఎవరికీ ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ప్రభుత్వం మరియు పార్టీ తరఫున సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ పవిత్ర రంజాన్ మాసం ప్రతి ఒక్కరి జీవితంలో శాంతి, సంతోషం, సుభిక్షం నింపాలని కోరుకుంటూ ముస్లిం సోదర సోదరీమణులందరికీ హృదయపూర్వక రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



## ప్రపంచ కిడ్నీ దినోత్సవం 2026 ఇతివృత్తం అందరికి మూత్రపిండాల ఆరోగ్యం

### ప్రజలను జాగ్రత్తగా చూసుకోవడం, గ్రహాన్ని రక్షించడం”

ఇటీవలి సంవత్సరాలలో, COVID-19 మహమ్మారి ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లకు స్పష్టమైన ఉదాహరణను అందించింది. COVIG-19 మహమ్మారి సంక్రమించని వ్యాధులపై ఇప్పటికే తగినంత ప్రపంచ రాజకీయ ఆరోగ్య నిబద్ధతను తీవ్రతరం చేసింది. సంక్రమించని వ్యాధులు చాలా తరచుగా తప్పుగా గుర్తించబడుతున్నాయి, సరైన జీవనశైలి ఎంపికలు లేని కారణంగా విధాన లోటులు, నివారణ కంటే నిర్వహణపై దృష్టి సారించే తగినంత ప్రజారోగ్య నిధుల కేటాయింపుతో కూడి ఉంటాయి' హృదయ సంబంధ వ్యాధులు, క్యాన్సర్, మధుమేహం దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధి వంటి గుర్తించబడిన సంక్రమించని వ్యాధులలో కొన్ని మాత్రమే. అయినప్పటికీ, ప్రపంచ సంక్రమించని వ్యాధుల యొక్క 55% భారం మూత్రపిండాల వ్యాధి వంటి ఈ సమూహం వెలుపల ఉన్న వ్యాధులకు కారణమని అంచనా వేయబడింది. ఇంకనూ, ఈ నాలుగు అనుకూలమైన సంక్రమించని వ్యాధుల భారం తరచుగా సహఉనికిలో ఉన్న మూత్రపిండ వ్యాధి సమక్షంలో విస్తరించబడుతుంది. విధాన నిర్ణేతలు మూత్రపిండ వ్యాధితో సహా సంక్రమించని. వ్యాధుల నివారణ, ముందస్తు గుర్తింపు నిర్వహణకు ప్రాధాన్యతనిచ్చే సమగ్ర ఆరోగ్య వ్యూహాలను అనుసరించాలి. అన్ని తెలిపారు.



## ఆల్ ఇండియా ఒలింపియాడ్ పరీక్షలలో (INTSO) శ్రీ చైతన్య యూసఫ్‌గూడ బ్రాంచ్ విద్యార్థుల ప్రభంజనం

జూబ్లీహిల్స్ 12 మార్చ్ (వాయిస్ టుడే): యూసుఫ్‌గూడలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాల లో అల్ ఇండియా ఒలింపియాడ్ పరీక్షలో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని, విద్యార్థులకు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ గారి చేతుల మీదుగా లి ల్యాప్ టాప్..ట్యాబ్.. స్మార్ట్ వాచ్ లు బహుమతులు గా అందజేసియున్నారుబిఈ సందర్భంగా పాఠశాల యజమాన్యం ప్రిన్సిపల్ నీలావతి . ఆర్ ఐ హరికృష్ణ . డీన్ రమేష్ ఒలంపియాడ్ ఇంచార్జ్ మనోజ్ ..లిఎమ్మెల్యే గారికి శాలువాతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూబివిద్యార్థులు చిన్నప్పటి నుంచే లక్ష్యంతో చదువుకుంటూ ముందుకు సాగితే భవిష్యత్తులో ఉన్నత స్థానాలను సాధించగలరని అన్నారు..బిఒలింపియాడ్ వంటి జాతీయ స్థాయి పరీక్షల్లో ప్రతిభ కనబరచడం గర్వకారణమని పేర్కొన్నారు. కష్టపడి చదువుకుంటూ తల్లిదండ్రులు, గురువులు మరియు సమాజానికి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు..బిఈ కార్యక్రమంలో ఏజీఎం శివరామకృష్ణ ఆర్ ఐ హరికృష్ణ కోఆర్డినేటర్ మురళీకృష్ణ ప్రిన్సిపల్ నీలావతి డీన్ రమేష్ ఒలంపియాడ్ఇన్చార్జ్ మనోజ్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎవిఆర్ & ఎన్ఎంఆర్ అపార్ట్మెంట్ యజమానులకు అండగా ఉంటాం : కసిరెడ్డి సింధూరెడ్డి

శేరిలింగంపల్లి, మార్చి 13 (వాయిస్ టుడే): చందానగర్ ప్రాంతంలోని ఎవిఆర్ మరియు ఎన్ఎంఆర్ అపార్ట్మెంట్ యజమానులకు తాము అండగా ఉంటామని బిజెవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, చందానగర్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ కసిరెడ్డి సింధూరెడ్డి తెలిపారు. గురువారం ఉదయం అపార్ట్మెంట్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు ఆమె అపార్ట్మెంట్ సముదాయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చందానగర్ ప్రాంతంలో కొన్ని అసాంఘిక శక్తులు అపార్ట్మెంట్ యజమానులను బెదిరింపులకు గురిచేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. ఇటువంటి బెదిరింపులను సహించబోమని, చట్టపరంగా వారిని ఎదుర్కొని ఫ్లాట్ల యజమానులకు పూర్తి అండగా నిలుస్తామని హెచ్చరించారు. ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆమె స్పష్టం చేశారు. అలాగే బిల్డర్లు నాణ్యతతో కూడిన నిర్మాణాలు చేపట్టి గృహ కొనుగోలుదారుల నమ్మకాన్ని పొందాలని కసిరెడ్డి సింధూరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్ అసోసియేషన్ సభ్యులు అఖిల్, కార్తీక్, రవిచంద్ర, రవీంద్ర, సతీష్ తదితరులు, మహిళలు మరియు ఫ్లాట్ యజమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సి పరీక్షా కేంద్రాల వద్ద సైబరాబాద్ పోలీసుల ఆంక్షలు



శేరిలింగంపల్లి, మార్చి 12 (వాయిస్ టుడే): రాబోయే ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షల సందర్భంగా శాంతి భద్రతలు కాపాడటంతో పాటు ఎలాంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు ఎం. రమేష్, ఐపీఎస్, కమిషనర్ ఆఫ్ పోలీస్, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 ప్రకారం, మార్చి 14, 2026 నుండి ఏప్రిల్ 16, 2026 వరకు నిర్వహించనున్న ఎస్ఎస్‌సి పరీక్షల సమయంలో అన్ని పరీక్షా కేంద్రాల పరిధిలో 200 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపులుగా చేరడాన్ని నిషేధించారు. అలాగే పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ఫోటోకాపీ (జిరాక్స్) మరియు ఇంటర్నెట్ కేంద్రాలు మూసివేయాలని ఆదేశించారు. ఈ ఆదేశాలు మార్చి 14, 2026 ఉదయం 6:00 గంటల నుంచి ఏప్రిల్ 16, 2026 సాయంత్రం 6:00 గంటల వరకు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద అమల్లో ఉంటాయి. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై చట్టంలోని సంబంధిత సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటారు అని ప్రజలకు పోలీసులు తెలియజేశారు.

ఈ ఆంక్షల నుండి వీరికి మినహాయింపు: విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు, విధుల్లో ఉన్న సైనిక సిబ్బంది, విధుల్లో ఉన్న హోం గార్డులు, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు మరియు అంత్యక్రియల ఊరేగింపులు.

## నవతారెడ్డి ఫోటోతో ఉన్న గోడ గడియారాలను ఆవిష్కరించిన కేటీఆర్



శేరిలింగంపల్లి, మార్చి 12 (వాయిస్ టుడే): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొత్తగా ఏర్పడిన చందానగర్ మరియు దీప్తి శ్రీనగర్ డివిజన్ లలో, మహిళల దినోత్సవ సందర్భంగా ప్రతి ఇంటికి మాజీ కార్పొరేటర్ బొబ్బా నవతారెడ్డి ఫోటోతో కలిగి ఉన్న గోడ గడియారం, కేసీఆర్ ఫోటోలు మరియు బీఆర్ఎస్ జెండాలు పంపిణీ చేసే ప్రత్యేక కార్యక్రమం జరుగుతోంది. ఈ ఈ సందర్భంగా నవత రెడ్డి ఫోటోతో ఉన్న గోడ గడియారాలను కేటీఆర్ (కే.టి. రామా రావు) బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించగా, శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఇంచార్జి మరియు కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు కూడా తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. నవతారెడ్డి ఆధ్వర్యంలో, ఈ రెండు డివిజన్లలో ప్రతి కుటుంబానికి నవతారెడ్డి ఫోటో కలిగిన గోడ గడియారం, కేసీఆర్ ఫోటో, బీఆర్ఎస్ జెండా అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రకాశ్, సలీం, గౌస్, చందర్ రావు, ప్రమోద్, అనంత్ రెడ్డి, శభన, బాబా మరియు అనేక పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ ప్రార్థనలో పాల్గొన్న అనిల్ కుమార్ యాదవ్



శేరిలింగంపల్లి, మార్చి 12(వాయిస్ టుడే): పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా హఫీజ్‌పేట్ ప్రాంతంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. స్థానిక ముస్లిం సోదరులతో కలిసి ఆయన ప్రార్థనలు చేసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. హఫీజ్‌పేట్ ప్రాంతంలో అక్తర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రంజాన్ మాసం సందర్భంగా నిర్వహించిన ప్రార్థనలు భక్తి శ్రద్ధల మధ్య సాగాయి. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ, రంజాన్ మాసం సహనం, దాతృత్వం, పరస్పర గౌరవం మరియు మానవతా విలువలను పెంపొందించే పవిత్రమైన కాలమని అన్నారు. సమాజంలో సౌహార్ద్రం, ఐక్యత పెంపొందించేందుకు ఇటువంటి పండుగలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ప్రాంతీయ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నరసింహుడి సేవలో నూతన గవర్నర్ శివప్రతాప్ శుక్లా

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న రాష్ట్ర నూతన గవర్నర్ శివప్రతాప్ శుక్లా గురువారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ్మాస్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు, వేద పండితులు ఆలయ సంప్రదాయంతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గవర్నర్ శుక్లా ధ్వజ స్తంభం వద్ద మొక్కి స్వామి వారి అంతరాలయంలో అర్చన పూజలు నిర్వహించారు. గవర్నర్ కు ఈవో శ్రీ స్వామి వారి మెమొంటోను, అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి లడ్డూ ప్రసాదం అందజేశారు. అనంతరం అనుబంధ శ్రీ పర్వతవర్ధిణి సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో స్పటిక లింగానికి అభిషేకం చేశారు. అంతకు ముందు గవర్నర్ పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ , రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డీఓ కృష్ణారెడ్డి తదితరులు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికారు.

## అరుణ్ బాబు నాయకత్వంలో బీసీ ఉద్యమాన్ని ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం..

### బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బాణాల అజయ్ కుమార్





హైదరాబాద్: మార్చి 12;(వాయిస్ టూ డే): ఇటీవల బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య తన కుటుంబసభ్యులతో కలిసి ప్రధాని మోదీని మర్యాదపూర్వకంగా కలిసారు. ప్రధానమంత్రితో బీసీల సమస్యల గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లాగా ప్రధాని సానుకూలంగా స్పందించి బీసీల డిమాండ్లు నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ, ఆంధ్ర, కర్ణాటక రాష్ట్ర లతో ప్రజలందరూ, డాక్టర్లు,ఇంజనీర్లు, మేధావులంతా అరుణ్ బాబు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులుగా నాయకత్వ బాధ్యతలు చేపట్టాలని కోరుకుంటున్నారని, ఈ సందర్భంగా డాక్టర్ అరుణ్ బాబు విద్యావంతుడు, ఐఏఎస్ ఇంటర్వ్యూ వరకు వెళ్ళారు. రాష్ట్రంలో దేశంలో జరుగుతున్న బీసీ సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న డాక్టర్ అరుణ్ బాబు కు బీసీ ఉద్యమాన్ని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించాలని ప్రధాని మోదీ ఎంపీ ఆర్. కృష్ణయ్యకు సూచించినట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాణాల అజయ్ కుమార్ తెలిపారు.

## పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం




వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: దూది వెంకటాపురం గ్రామంలో గ్రామంలో పదో తరగతి విద్యార్థిని విద్యార్థుల వీడుకోలు కార్యక్రమం'లో పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్స్ పాడ్స్ అందచేసిన గ్రామ సర్పంచ్ నడిమింటి నరేష్ అలాగే వారు మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు అందరు చక్కగా చదువుకొని ఎగ్జామ్స్'లో 10/10 వచ్చేవిధంగా ప్రయత్నం చేసి తల్లిదండ్రులకి మరియు స్కూల్ ఉపాధ్యాయులకి గ్రామనికి మంచి పేరు తేవాలని అలాగే విద్యార్థులకి ( ఆల్ ది బెస్ట్ ) చెప్పడం జరిగింది.

## రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డిని ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కలిసిన కాంగ్రెస్ నాయకులు



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- సీఎం రేవంత్ రెడ్డిగారి సలహాదారు, సీనియర్ కాంగ్రెస్ నేత వేం నరేందర్ రెడ్డిని ఉప్పల్ కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు.వేం నరేందర్ రెడ్డి ఇటీవల కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడిగా ఎన్నిక అయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేం నరేందర్ రెడ్డిగారిని కలిసి శుభాకాంక్షలుతెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంజయ్య గుప్తా,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి,బజార్ జగన్నాథ్ గౌడ్, తెల్కల మోహన్ రెడ్డి ,లింగం పల్లి రామకృష్ణ ,ఈగ ఆంజనేయులు ముదిరాజ్ ,తుమ్మల దేవి రెడ్డి,డిల్లీ చంద్ర శేఖర్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పటాన్చెరులో అంబరాన్ని అంటిన మహిళా దినోత్సవ సంబరాలు

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..**
**ఆలోచింపచేసిన ఉపన్యాసాలు..**

**మార్పు ఇంటి నుండి మొదలు కావాలి**

**ప్రతి మహిళా ఆరోగ్యకరమైన జీవితాన్ని కొనసాగించాలి..**

**ప్రత్యేక క్యాంపుల ద్వారా HPV వ్యాక్సిన్ పంపిణీ**

**మహిళా పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, ఆయన సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి ల ఆధ్వర్యంలో గురువారం పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి. నియోజకవర్గ పరిధిలోని మహిళా ప్రజా ప్రతినిధులు, వేలాదిమంది మహిళలు కార్యక్రమానికి హాజరయ్యారు. ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ అంశాలపై ప్రముఖులచే ఉపన్యాసాలు, బహుమతుల పంపిణీ కార్యక్రమాలు అందరిని ఉత్సాహపరిచాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ఒక కుటుంబంలో మహిళా విద్యావంతురాలు అయితే ఒక తరం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని కోరారు. సర్వైకల్ క్యాన్సర్ విముక్తి కోసం ప్రభుత్వం అందిస్తున్న హ్యూమ వ్యాక్సిన్ ను బాలికలతో మొదలు మహిళలందరూ వేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అవసరమైన పక్షంలో పటాన్చెరు నియోజకవర్గంలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ప్రతి మహిళకు వ్యాక్సిన్ అందిస్తామని హామీ ఇచ్చారు.

గత 25 సంవత్సరాలుగా పటాన్చెరు కేంద్రంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఆడ కూతురు ఉన్నత చదువులు చదువుకోవాలన్న సమున్నత లక్ష్యంతో పటాన్చెరు పట్టణంలో కేజీ నుండి పీజీ వరకు ఆధునిక వసతులతో ప్రభుత్వ విద్యాసంస్థలు నెలకొల్పడం జరిగిందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని కోరారు. జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు వంటిల్లు నుండి అంతరిక్షం వరకు తమ సత్తా చాటుతున్న నేటికీ గృహ హింసకు గురి కావడం బాధాకరమన్నారు. మహిళల పట్ల మార్పు తమ గృహాల నుండే మొదలు కావాలని అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మహిళల ఆర్థిక సమృద్ధికి పెద్దపీట వేస్తూ వేల కోట్ల రూపాయలు కేటాయించారని గుర్తు చేశారు.

ప్రముఖ వైద్యులు, ఎమ్మెల్యే జిఎంఆర్ కోడలు గూడెం కిరణ్మయి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి మహిళా విజయం వెనుక ఎందరో మహిళల త్యాగం నెలకొని ఉందని తెలిపారు. మహిళ ఆర్థిక అభ్యున్నతి, ఉన్నత అవకాశాలు పొందాలంటే సంపూర్ణ సహకారం అందించాల్సిన గురుతర బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కుటుంబానికి వెన్నెముకగా నిలిచే మహిళ తన ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి సంవత్సరం విధిగా ఆరోగ్య చికిత్సలు చేయించుకోవాలని కోరారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న హ్యూమ వ్యాక్సిన్ తప్పకుండా వేయించుకోవాలని కోరారు. అవసరమైన పక్షంలో జిఎంఆర్ ఫౌండేషన్ ద్వారా సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ప్రతి కుటుంబంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు మహిళల పట్ల ఏ విధంగా ప్రవర్తించాలో బాల్యం నుండే అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం డాక్టర్ కవితా రెడ్డి, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ ఆర్తి, ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి లు ప్రసంగించారు. మహిళా దినోత్సవ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, యాదగిరిగుట్ట లడ్డు ప్రసాదాన్ని అందజేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో… (వాయిస్ టుడే ప్రతినిధి):- హైదరాబాదులోని లోక్ సభ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని , తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీర్ల అయిలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి లడ్డు ప్రసాదాన్ని వారి ఇరువురికి అందజేశారు.



## వేం నరేందర్ రెడ్డిని కలసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో… (వాయిస్ టుడే ప్రతినిధి):- రాజ్యసభ ఎంపీ గా ఏకగ్రీవంగా ఎన్నికైన వేం నరేందర్ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాజీ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం, శివ కుమార్, మర్యాదపూర్వకంగా కలిశారు.యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి లడ్డు ప్రసాదాన్ని ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర, ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి తమ కృషి అవసరమని బీర్ల అయిలయ్య వేం నరేందర్ ని కోరారు.




## అమృత స్కీం లో ప్రతి ఒక్క మహిళా పాల్గొని తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటాలి

### - భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో…. (వాయిస్ టుడే ప్రతినిధి ):- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా మార్చి 6వ తేదీ నుండి మార్చి 15వ తేదీ వరకు గల కార్యక్రమంలో భాగంగా నేడు స్థానిక భువనగిరి చెరువు కట్ట వద్ద గల 14 ఎకరాల ఎస్ ఎల్ ఎన్ ఎస్ అర్బన్ పార్క్ ఓపెన్ స్పేస్ లో లి అమృత్ మిత్ర ఉమెన్ ఫర్ ట్రీ కార్యక్రమంలో భాగంగా గౌరవ చైర్ పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్ మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇట్టి అమృత స్కీం లో ప్రతి ఒక్క మహిళా పాల్గొని తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునివ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వార్డు సభ్యులు జాలిగం విగ్నేష్, టి.ఎం.సి శ్యామల, సీవో సువర్ణ , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి

### - భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



ప్రతిష్టాత్మకంగా చేపట్టిన " ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా మార్చి 6వ తేదీ నుండి మార్చి 15వ తేదీ వరకు చేయబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం రోజు 12 తేదీన భువనగిరి పురపాలక సంఘం పరిధి లోని వార్డు నెం.10, 25, 32 లలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తంగళ్ళపల్లి శ్రీవాణి రవి కుమార్ మున్సిపల్ కమిషనర్ జి. రామలింగం, వార్డు సభ్యులు బింగి నరేష్, బెండె స్వరూప లాల్ రాజు, బర్రె సంఘవి కరుణాకర్,పాల్త్య వెంకటేష్,జంగిటి వినోద్ కుమార్, బొంతల నర్సింగ్ రావు, తుమ్మేటి పాండు జాలిగం విగ్నేశ్, సుదగాని సరిత రాజు, సరగడ రాజ్యలక్ష్మి అమర్, మున్సిపల్ అధికారులు, నాయకులు,ప్రజాప్రతినిధులు, వార్డు ప్రజలు, సిబ్బంది, అందరూ కూడా హాజరయ్యారు.ఈ సందర్భంగా చైర్పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ, భువనగిరి పురపాలక సంఘ పరిధిలోని మొత్తం 35 వార్డులలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలలో భాగంగా ప్రతిరోజు ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహించడం జరుగుతుందని, ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలు ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.



## యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ్మాస్వామిని దర్శించుకున్న రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. (వాయిస్ టుడే ప్రతినిధి):- రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ్మాస్వామి పుణ్యక్షేత్రాన్ని గురువారం కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు.రాష్ట్ర గవర్నర్ కు ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య,జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ , రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి గవర్నర్ కు పూల మొక్కలు బహుకరించి స్వాగతం పలికారు. తొలుత రాష్ట్ర గవర్నర్ పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. వేద పండితులు, అర్చకులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి భావానీ శంకర్ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు, వేద పండితులు ఆలయ సంప్రదాయంతో పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. గవర్నర్ ధ్వజ స్తంభం వద్ద మొక్కి స్వామి వారి అంతరాలయం లోఅర్చన పూజలు నిర్వహించారు.కార్య నిర్వాహణాధికా స్వామి వారి మెమొంటోను అందచేశారు. ఆలయ అనువంశిక ధర్మకర్త స్వామి వారి ప్రసాదాన్ని గవర్నర్ కు అందచేశారు. అనంతరం అనుబంధ దేవాలయం శ్రీ పర్వత వర్ధిణి సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో స్పటిక లింగానికి అభిషేకం చేసిన గవర్నర్ దంపతులు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన చేసుకుని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలి

**ప్రభుత్వ విప్పు..ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.**

**ప్రభుత్వ పలాలు నిరుపేద ప్రజలకు అందించేలా నూతన మున్సిపల్ చైర్మన్ పాలకవర్గం.. గ్రామ పంచాయతీ చైర్మన్‌లు.. అధికారులు సహకరించాలి...**

**ప్రభుత్వ విప్పు బీర్ల ఐ లయ్య**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో...( వాయిస్ టుడే ప్రతినిధి):- ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల పై పూర్తి అవగాహన చేసుకుని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు గ్రామాలలో, వార్డులలో అందించి జిల్లాను అభివృద్ధిలో ముందు ఉంచాల్సిన బాధ్యత సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు, చైర్ పర్సన్ లపై ఉందని .... ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు.గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ఏ99 రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా భువనగిరి పట్టణంలోని వి- కన్వెన్షన్, న్యూ వివేరా లో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు, సర్పంచులకు, చైర్ పర్సన్ లకు ఒకరోజు అవగాహన శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా రాష్ట్ర గేయం వందేమాతరం గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ... ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుంచి జూన్ 12 వరకు కొనసాగుతుందని , సర్పంచులు, వార్డు మెంబర్లు, చైర్ పర్సన్ లు గ్రామాలలో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి పేదవారికి అమలు చేసేలా చూడాలన్నారు. గత రెండు సంవత్సరాల వ్యవధిలో రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు ,200 యూనిట్లు ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డుల జారీ, సన్న బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజాపాలన ప్రజా ప్రభుత్వం అమలు చేసిందన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకొని గ్రామాలను అందంగా తీర్చిదిద్దే విధంగా పనులు చేపట్టాలన్నారు. అవసరమైన నీరును ఆలేరు నియోజకవర్గంలో అన్ని చెరువులు నింపడం జరిగిందన్నారు. రాబోవు కాలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది కాబట్టి గ్రామాలలో, పట్టణాలలో నీటి ఎద్దటి లేకుండా సమస్యలు పరిష్కరించాలన్నారు.ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్) మాట్లాడుతూ... ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యశరణ ప్రణాళికను నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు సర్పంచులు అవగాహన కలిగి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని, ఐదు సంవత్సరాల పాలనకు మంచి సహకారం ప్రజలకు అందించాలన్నారు. ప్రజలు మెచ్చేలా అభివృద్ధి పనులు గ్రామాలలో, పట్టణాలలో చేపట్టాలున్నారు. ప్రభుత్వ పథకాలను అవగాహన చేసుకుని వాటిని ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలో తెలుసుకొని గ్రామాలు అభివృద్ధి పథంలో ఉంచాలన్నారు.భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. సర్పంచులు వార్డు మెంబర్లు ప్రజలకు ఏ సమస్య ఉందో తెలుసుకుని వారికి అవసరమైన సాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు ,ఇతర అభివృద్ధి పనులను గ్రామాలలో చేపట్టాలన్నారు. ప్రభుత్వం నుండి నిధులు మంజూరు అవుతున్నందున 5 ఏళ్ల పాలన సజావుగా నిర్వహించి ప్రజలకు మెచ్చి నచ్చి నట్టుగా సేవలు అందించాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల అవగాహన కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పనులు అర్హులైన ప్రతి పేదవారికి అందించే బాధ్యత గ్రామ సర్పంచులు, వార్డు మెంబర్లు, చైర్ పర్సన్ లదేనని అన్నారు. సాగునీటికి అన్ని చెరువులను నింపుకున్నామని ఎక్కడైనా సమస్య ఉంటే అక్కడికి వెళ్లి సమస్యలు పరిష్కరించాలని ఏ సమస్య ఉన్న పరిష్కరించే బాధ్యత నాదని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్యం, పరిశుభ్రత పాటించినట్లయితే గ్రామాలు చాలా అందంగా తీర్చిదిద్దబడతాయి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా 10 ప్రధాన అంశాలను గ్రామాలలో, వార్డులలో సమస్యలు తీర్చి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ లో ఉన్న ఫైల్స్ క్లియర్ చేయడం జరుగుతుందన్నారు. నీటి ఎద్దడి లేకుండా ఎండలు దృష్టిలో పెట్టుకొని ముందస్తు ప్రణాళికలు వేసుకొని మీ మీ గ్రామాలలో సమస్యలు పరిష్కరించాలన్నారు. గ్రామ సర్పంచులు, కౌన్సిలర్లు ప్రజలకు అన్ని సదుపాయాలను గ్రామాలలో, పట్టణాలలో అభివృద్ధి పనులు చేపట్టి స్వయం సభివృద్ధి సాధించే విధంగా కృషి చేయాలన్నారు. సెర్ప్ సి.ఈ. ఓ, పంచాయతీ రాజ్ కమీషనర్ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ ప్రతి మండలంలో ప్రజా పాలన వచ్చినప్పటినుండి ఎన్నో అభివృద్ధిలు చేపట్టామన్నారు. తరతరాలుగా గుర్తుండే విధముగా అభివృద్ధి పనులు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ..,99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గురించి అవసరమైన అవగాహన అందించేందుకు నూతన వార్డు సర్పంచులు, వార్డ్ మెంబర్లు, చైర్ పర్సన్ లు లకు ఏర్పాటు చేసిన ఈ శిక్షణ కార్యక్రమం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలను , పట్టణాలను అందంగా తీర్చిదిద్దాలని అన్నారు. ప్రభుత్వ పథకాల అమలు తీరు, లబ్దిదారుల ఎంపిక, ప్రభుత్వ పని తీరు లో వచ్చిన మార్పుల గురించి తెలుసుకోవాలన్నారు.ప్రతి శాఖ సంబంధించి పని తీరు ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమంలో తెలుస్తుందని, ప్రజా ప్రతినిధులకు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవాలని అన్నారు.

ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ లో భాగంగా జిల్లాలో ప్రమాద నివారణకు, మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, గ్రామాలలో పట్టణాలలో రాష్ డ్రైవింగ్, వేరే హెల్మెట్,నో డ్రగ్స్ తదితర అంశాల గురించి ప్రజలకు ,ముఖ్యంగా ఎదుగుతున్న పిల్లలకు విధిగా అవగాహనకల్పించాలన్నారు.ప్రణాళికలోని 10 ప్రధాన అంశాలను జిల్లా అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్రంగా వివరించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు,జడ్పీ సీఈవో శోభారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీరాజ్ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, మండలాల చైర్మన్లు, వార్డు మెంబర్లు, సర్పంచులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



**మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా కవ్వంపల్లి సత్యనారాయణ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా పదవి స్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు, దళిత మీూా లు, మాజీ ఎస్సి విభాగం అధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం అన్న మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమని విజయవంతం చేయడం జరిగింది.**

- వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు

## నాచారంలో ఘనంగా రవి నాయక్ నేనావత్ జన్మదిన వేడుకలు



నాచారం (వాయిస్ టుడే):బిజెపి ఎస్టి మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు రవి నాయక్ నేనావత్ జన్మదిన వేడుకలు అభిమానులు, శ్రేయోభిలాషులు, కార్యకర్తల మధ్య ఘనంగా జరుపుకున్నారు. నాచారం హెచ్ఎంటి నగర్ లోని ఆయన నివాసం వద్ద కేక్ కట్ చేసి బానసంచ పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ తన జన్మదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# గోస్పెల్ గ్లోబల్ మినిస్ట్రీస్ 36వ వార్షికోత్సవం

## క్రిస్మస్-నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న బండి రమేష్




కూకట్ పల్లి : మార్చి 12(వాయిస్ టుడే): గోస్పెల్ గ్లోబల్ మినిస్ట్రీస్ 36వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని, అలాగే తెలంగాణ ప్రభుత్వం మైనార్టీ సంక్షేమానికి అందిస్తున్న సహకారంతో క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం బిషప్ ఆర్.ఏ. పాల్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కూకట్‌పల్లి ఇన్‌చార్జ్ మరియు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన క్రిస్మస్ కేక్ కట్ చేసి అక్కడికి వచ్చిన క్రిస్టియన్ సోదర సోదరీమణులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ సందేశాన్ని పంచుకుంటూ ప్రేమ, శాంతి, సోదరభావం సమాజంలో మరింత పెంపొందాలని ఆకాంక్షించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. క్రిస్టియన్ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలను పరస్పరం పంచుకున్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ సమాజంలో ఐక్యత, శాంతి, పరస్పర గౌరవం పెంపొందించేందుకు ఇలాంటి సమావేశాలు ఎంతో అవసరమని తెలిపారు. ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని, అందరికీ సమాన అవకాశాలు కల్పించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గాలి బాలాజీ, పుష్ప రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, గంధం రాజు, దినేష్ కుమార్, శివ చౌదరి, సుజాత, వాణి, శైలజ, శ్రీకాంత్ పటేల్, పులి శివ గౌడ్, నాయుడు, మదన్ మోహన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశోధనలో డాక్టర్ నీలం ఇంజెటికి పీహెచ్.డీ



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థిని నీలం ఇంజెటిని డాక్టరేట్ వరించింది. 'ప్రయోగాత్మక జంతువులలో నాడీ సంబంధిత రుగ్మతలకు వ్యతిరేకంగా సంభావ్య మూలికల యొక్క న్యూరోప్రొటెక్టివ్ ప్రభావం' అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ పరిశోధన అల్జీమర్స్ వ్యాధిని పరిష్కరించడంలో ఔషధ మొక్కల యొక్క న్యూరోప్రొటెక్టివ్ సామర్థ్యాన్ని అన్వేషించినట్టు తెలియజేశారు. సాంప్రదాయకంగా మూలికా వైద్యంలో ఉపయోగించే మొక్కలైన ఇండిగోఫెరా ప్రోస్ట్రాటా, లాంటానా కమారా యొక్క ఫైటోకెమికల్, చికిత్సా లక్షణాలపై ఈ అధ్యయనం దృష్టి సారించిందన్నారు. సిలికో మాలిక్యులర్ డాకింగ్, జీసీ-ఎంఎస్ విశ్లేషణ, ప్రయోగాత్మక జంతు అధ్యయనాలలో అధునాతనమైన పురోగతి ద్వారా, పరిశోధన అమిలాయిడ్-బీటా, ఎసిటైల్ కోలినెస్టెరేస్ తో సహా కీలకమైన అల్జీమర్స్ వ్యాధి లక్షణాలతో మొక్కల నుంచి ఉత్పన్నమైన సమ్మేళనాల యొక్క ఆశాజనక పరస్పర చర్యలను ప్రదర్శించినట్టు వివరించారు. ప్రయోగాత్మక నమూనాలలో గణనీయమైన యాంటీఆక్సిడెంట్ కార్యకలాపాలు, జ్ఞాపకశక్తి, అభ్యాసంలో మెరుగుదల కూడా ఈ పరిశోధన ఫలితాలు తేల్చాయని, ఇది మొక్కల బలమైన న్యూరోప్రొటెక్టివ్ సామర్థ్యాన్ని వెల్లడిస్తోందన్నారు. ఈ మూలికా వనరులు అల్జీమర్స్ వ్యాధికి కొత్త చికిత్సా విధానాల అభివృద్ధికి దోహదపడతాయని, తదుపరి క్లినికల్ పరిశోధనలను ప్రోత్సహిస్తాయని అధ్యయనం సూచిస్తున్నట్టు తెలిపారు. డాక్టర్ నీలం సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## ఇస్నాపూర్ ఆటో కార్మికులకు అండగా ఉంటా బి గడీల శ్రీకాంత్ గౌడ్

ఇస్నాపూర్ - పాశంమైలారం రూట్ లో నడుస్తున్న (షీ షటిల్) ఉచిత బస్సులను ఇస్నాపూర్ - లింగంపల్లి రూట్ లోకి మార్చాలి

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న ఆటో కార్మికులకు....పాశంమైలారం పారిశ్రామిక వాడలో నూతనంగా ఏర్పాటు చేసిన (షీ షటిల్)ఉచిత బస్సు వల్ల పూర్తిగా ఉపాధి కోల్పోయిన ఇస్నాపూర్ పరిసర గ్రామాల ఆటో కార్మికులు కొన్ని పరిశ్రమల యాజమాన్యం తమ సొంత లాభం కోసం ఉచిత సర్వీస్ బస్సును తెరకెక్కించి పన్ను ఎగవేతకు పాల్పడుతున్నారు కార్మికుల మీద అంత చిత్తశుద్ధి ఉంటే వందల పరిశ్రమలు ఉన్న పాశంమైలారం లో సరైన ఫైర్ ఇంజన్ సర్వీస్ ఎందుకు లేదు ? మెరుగైన వైద్య సేవలు కోసం ఆసుపత్రి ఎందుకు లేవు ? సేఫ్టీ ప్రికాషన్స్ లేకపోవడం వల్లనే కదా సిగాచి లాంటి పేలుడు ఘటన జరిగినప్పుడు ఇతర ప్రాంతాల నుండి ఫైర్ ఇంజన్ లను రప్పించుకున్నారు. వేల ఎకరాల పరిశ్రమ భూములు ఉన్నప్పటికీ ఒక్క పార్కు స్థలాన్ని అయినా సరైన రీతిలో మెయింటైన్ చేసే సోయి లేదు,పరిశ్రమ రోడ్డులో వీధి దీపాలు లేవు,కనీసం త్రాగు నీరు కోసం ఉచిత వాటర్ ప్లాంటు కూడా లేదు,కామన్ టాయిలెట్స్ లేవు,ఇవన్నీ సగటు కార్మికులకు కావాల్సిన మౌలిక వసతులు కదా...వీటిని ఎందుకు పట్టించుకోరు. ఉచిత బస్సులో ప్రయాణించే మహిళలను ఆమడ దూరంలో వదిలేస్తే కాలినడకన కిలోమీటర్ల మేర పరిశ్రమకు నడిచి వెళ్లే పరిస్థితి. నిత్యం వేలాది మంది కార్మికులతో రద్దీగా ఉండే ఇస్నాపూర్ ప్రాంతంలో కార్మికులను సకాలంలో పరిశ్రమలకు చేర్చాలంటే ఆటో కార్మికుల వల్లనే సాధ్యం అవుతుందని అన్నారు ఇస్నాపూర్ - పాశంమైలారం రూట్ లో నడుస్తున్న (షీ షటిల్) ఉచిత బస్సులను ఇస్నాపూర్ - లింగంపల్లి రూట్ లోకి మళ్లిస్తే గంటల తరబడి బస్సుల కోసం వేచి ఉంటున్న మహిళలకు ఉపశమనం లభిస్తుంది. వెంటనే ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకుని ఆటో కార్మికులకు ఉపాధి కోల్పోకుండా జీవనం సాగించుకోవడానికి అవకాశం కలిపించగలరు అని స్థానిక భానుర్ పోలీస్ శాఖ వారిని,పటాన్ చెరు డీఎస్పీని,కోరిన పటాన్ చెరు మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్.



## పలు దుకాణాలపై సివిల్ సప్లై అధికారుల దాడులు

### 32 గృహ వినియోగ ఎల్పిజి సిలిండర్లు స్వాధీనం

సికింద్రాబాద్, మార్చ్ 12 వాయిస్ టుడే ప్రతినిధి: సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో గృహ వినియోగానికి ఉద్దేశించిన ఎల్పీజీ సిలిండర్లను దుకాణాల్లో అక్రమంగా ఉపయోగిస్తున్న వారిపై అధికారులు దాడులు నిర్వహించారు. గత రెండు రోజులుగా చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో మొత్తం 32 గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. పార్సిగుట్ట, పద్మారావు నగర్, రెజిమెంటల్ బజార్, తుకారాం గేట్, లాలాపేట్, చిలకలగూడ తదితర ప్రాంతాల్లో ఈ దాడులు నిర్వహించారు. దుకాణాల్లో గృహ వినియోగ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తున్నట్లు గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ దాడులను సికింద్రాబాద్ అసిస్టెంట్ సివిల్ సప్లైస్ ఆఫీసర్ జి.వి. చాముండేశ్వరి ఆధ్వర్యంలో డీటీలు ఉత్తేజ్ సాగర్, అభిషేక్, శ్రీనివాస్, అరుణతో పాటు ఇన్‌స్పెక్టర్లు పాల్గొని నిర్వహించారు. అక్రమంగా గ్యాస్ సిలిండర్లను వినియోగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. గృహ వినియోగ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగించవద్దని సూచించారు.

# విశ్వవిద్యాలయాలు సాంకేతికతను వేగంగా స్వీకరించాలి



**తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిస్టారెడ్డి....**

**ఓయు లో డిజిటల్ ఉన్నత విద్య జాతీయ సెమినార్ ప్రారంభం...**

సికింద్రాబాద్, మార్చి 12 (వాయిస్ టుడే ప్రతినిధి): విశ్వవిద్యాలయాలు సాంకేతికతను వేగంగా స్వీకరించాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిస్టారెడ్డి సూచించారు. ఈ మేరకు గురువారం ఉస్మానియా యూనివర్సిటీలోని ఎడ్యుకేషనల్ మల్టీమీడియా రీసెర్చ్ సెంటర్ వేదికగా ఉన్నత విద్య పునర్నిర్మాణం: వికసిత్ భారత్ 2047 దిశగా డిజిటల్ మార్గాలు అనే అంశంపై రెండు రోజుల జాతీయ సెమినార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నాణ్యమైన విద్యను అందరికీ అందుబాటులోకి



తీసుకురావడంలో డిజిటల్ ఎడ్యుకేషనల్ మీడియా కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. గ్లోబల్ నాలెడ్జ్ ఎకానమీ అవసరాలకు అనుగుణంగా డిజిటల్ బోధనా విధానాలను అమలు చేయడం కీలకమని తెలిపారు. జాతీయ విద్యా విధానం, డిజిటల్ ఫ్రేమ్‌వర్క్‌ల అనుసంధానం ద్వారా విద్యా రంగంలో నూతన మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. కన్సార్టియం ఫర్ ఎడ్యుకేషనల్ కమ్యూనికేషన్ ఇప్పటికే పదకొండు పూర్తి స్థాయి ఆన్‌లైన్ డిగ్రీ ప్రోగ్రామ్‌లను సిద్ధం చేసిందని, వాటిని త్వరలో విశ్వవిద్యాలయాల ద్వారా ఉచితంగా అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. విదేశీ విశ్వవిద్యాలయాలు భారతదేశంలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో దేశీయ వర్చువల్ విద్యను బలోపేతం చేయడం ద్వారా మేధో వలసలను తగ్గించవచ్చని పేర్కొన్నారు. అలాగే 'ప్రాంప్ట్ ఇంజనీరింగ్' వంటి ఆధునిక నైపుణ్యాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సెమినార్‌లో కృత్రిమ మేధస్సు (AI), మూక్స్ (MOOCs), మీడియా ఆధారిత బోధన వంటి అంశాలపై చర్చలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో కన్సార్టియం ఫర్ ఎడ్యుకేషనల్ కమ్యూనికేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ డా.పరిక్షిత్ సింగ్ మన్హాస్, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం, ఎడ్యుకేషనల్ మల్టీమీడియా రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ పి. రఘుపతి తదితరులు. పాల్గొన్నారు.



## దేశ నిర్మాణంలో సివిల్ ఇంజనీర్ల పాత్ర కీలకం

**నీటి వనరులు, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై కొత్త ఆవిష్కరణలు అవసరం: మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

**ఓయూ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్మాణ్--26 ను ప్రారంభించిన మంత్రి...**

సికింద్రాబాద్, మార్చు 12 వాయిస్ టుడే ప్రతినిది: దేశ నిర్మాణంలో సివిల్ ఇంజినీర్ల పాత్ర ఎంతో కీలకమని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, సివిల్ సప్లైస్ శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (ఏ) సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 24 వ జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు 'నిర్మాణ్--26'ను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి వనరుల నిర్వహణ, సాగు నీటి మౌలిక సదుపాయాల అభివృద్ధి, సుస్థిర అభివృద్ధి వంటి రంగాల్లో కొత్త ఆవిష్కరణలు అవసరమని అన్నారు. నీటి కొరత, వాతావరణ మార్పులు వంటి సవాళ్లను ఎదుర్కొనేందుకు సివిల్ ఇంజినీర్లు సృజనాత్మక పరిష్కారాలను కనుగొనాలని సూచించారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ ఇంజినీర్-ఇన్-చీఫ్ (జనరల్) ఓ.వి. రమేశ్ బాబు మాట్లాడుతూ పెద్ద స్థాయి మౌలిక వసతుల ప్రాజెక్టుల అమలులో ప్రాక్టికల్ పరిజ్ఞానం, ఫీల్డ్ అనుభవం, అంతరశాఖ సహకారం అవసరమని తెలిపారు. ఓయూ విసి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యలో పరిశోధన, ఆవిష్కరణలు, పరిశ్రమ--విద్యాసంస్థల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు. ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇలాంటి సదస్సులు దోహదపడతాయన్నారు. సదస్సు లో హ్యాకథాన్లు, కోడింగ్ పోటీలు, టెక్నికల్ క్విజ్‌లు, ప్రాజెక్ట్ ప్రదర్శనలు, వర్క్‌షాపులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో పలువురు అధ్యాపకులు, పరిశ్రమ నిపుణులు, వివిధ ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## అశోక్ నగర్ సమీపంలో దారి మళ్లింపు

సికింద్రాబాద్, మార్చ్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి): అశోక్ నగర్ సమీపంలోని అరవింద్ నగర్ వద్ద హుస్సేన్ సాగర్ సర్ప్లస్ నాలా వంతెన కూల్చివేత, పునర్నిర్మాణ పనుల దృష్ట్యా, నేటి నుండి ట్రాఫిక్ మళ్లింపులు జరుగుతాయి. నాయని నరసింహారెడ్డి స్టీల్ బ్రిడ్జి కింద ఉన్న పిల్లర్ నెం. 16 నుండి 17 మధ్య రహదారుల్లో ట్రాఫిక్ రద్దీ ఏర్పడే అవకాశం ఉన్నాందున ప్రయాణికులు తమ ప్రయాణాన్ని ముందుగానే ప్లాన్ చేసుకోవాలని గాంధీ నగర్ ట్రాఫిక్ పోలీసులు సూచించారు. రద్దీని నివారించడానికి ఈ క్రింది ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలన్నారు.

**ట్రాఫిక్ మళ్లింపు ప్రత్యామ్నాయ మార్గాలు:**

1. హిమాయత్ నగర్ స్ట్రీట్ నెం: 9 నుండి ఇందిరా పార్క్ ఎక్స్ రోడ్ వైపు వెళ్లే వాహనాలు (ద్విచక్ర వాహనాలు మినహా), అశోక్ నగర్ ఎక్స్ రోడ్ వద్ద మళ్లించబడతాయి. ఇవి అశోక్ నగర్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం - బాకారం బ్రిడ్జి - ఎల్ఐసి కాలనీ - బండమైసమ్మ ఎక్స్ రోడ్ - ధర్నా చౌక్ మార్గ్ మీదుగా ఇందిరా పార్క్ ఎక్స్ రోడ్‌కు చేరుకోవాలి. 2. ఆర్టీసీ ఎక్స్ రోడ్ నుండి ఇందిరా పార్క్ ఎక్స్ రోడ్ వైపు వెళ్లే వాహనాలు (ద్విచక్ర వాహనాలు మినహా), అశోక్ నగర్ ఎక్స్ రోడ్ వద్ద మళ్లించబడతాయి. ఇవి అశోక్ నగర్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం - బాకారం బ్రిడ్జి - ఎల్ఐసి కాలనీ - బండమైసమ్మ ఎక్స్ రోడ్ - ధర్నా చౌక్ మార్గ్ మీదుగా ఇందిరా పార్క్ ఎక్స్ రోడ్‌కు చేరుకోవాలి. 3. బాకారం నుండి ఇందిరా పార్క్ ఎక్స్ రోడ్ వైపు వెళ్లే వాహనాలు (ద్విచక్ర వాహనాలు మినహా), బాకారం బ్రిడ్జి వద్ద మళ్లించబడతాయి. ఇవి కుడి వైపుకు తిరిగి ఎల్ఐసి కాలనీ - బండమైసమ్మ ఎక్స్ రోడ్ - ధర్నా చౌక్ మార్గ్ మీదుగా ఇందిరా పార్క్ ఎక్స్ రోడ్‌కు చేరుకోవాలి. ప్రయాణికులు తాజా ట్రాఫిక్ సమాచారం కోసం మా సోషల్ మీడియా వేదికలైన హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ఫేస్‌బుక్ పేజీ (facebook.com/HYDTP) మరియు ఎక్స్ (ఏన్‌ఖూ) ఖాతాలను అనుసరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రయాణంలో ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే, సహాయం కోసం ట్రాఫిక్ హెల్ప్‌లైన్ నంబర్ 9010203626 కు కాల్ చేయాలని సూచించారు.

## బారులు తీరిన కారులు...

సికింద్రాబాద్, మార్చ్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి): హైదరాబాద్ నగరంలోని పలు పెట్రోల్ బంకుల్లో కారులు బారులు తీరాయ్. సిఎన్జి కొరత వల్ల వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచి ఉన్నాయి. ఆర్టీసీ క్రాస్ రోడ్ ప్రాంతంలోని భారత్ పెట్రోల్ బంక్ లోని ని సీఎన్జీ స్టేషన్ వద్ద గురువారం వాహనాలు దాదాపు 2 కిలోమీటర్ల పొడుగునా క్యూవరసలో గంటల తరబడి ఉన్నాయ్. దిగుమతులు తగ్గడంతో సరఫరా 50%కి పడిపోవడం, ఆటోలు, క్యాబ్‌లు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. సరఫరా తగ్గింపు,యుద్ధం కారణంగా సీఎన్జీ దిగుమతులు తగ్గి, సరఫరాలో భారీగా అంతరాయం ఏర్పడిందని సరఫరా తగ్గడంతో చాలా బంకులు 'నో స్టాక్' బోర్డులు పెడుతున్నాయి. దీంతోసిఎన్‌జీ బంకుల వద్ద వాహనదారులు 2 నుంచి 3 గంటల సమయం వృథా చేసుకోవాల్సి వస్తోందన్నారు. ముఖ్యంగా ఓలా, ఉబెర్, ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. తద్వారా ఈ పరిస్థితి తీవ్రంగా ఉందని వాహనాలు దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## ఓయులో ఘనంగా జాతీయస్థాయి టెక్నికల్ సింపోజియాలు

సికింద్రాబాద్, మార్చ్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల లోని వివిధ విభాగాలలో వేరువేరు పేర్లతో జాతీయస్థాయి టెక్నికల్ ఫెస్టివల్ సింపోజియాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సింపోజియాలను ఓయూ వైస్చాన్సలర్ ప్రొఫెసర్ కుమార్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మంగునాయక్లతో కలిసి ఆయా విభాగాలలో ప్రారంభించారు. దీంతో ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులతో సందడిగా మారింది. ఈ సింపోజియాలను విద్యార్థులే కన్వీనర్ల వ్యవహరిస్తూ నిర్వహిస్తుండగా ఆయా విభాగాల అధ్యాపకులు వారి కి సలహాలు సూచనలు ఇస్తున్నారు. విద్యార్థుల అభిప్రాయాలు పరిశోధనల అనుభవాలను ఒక వేదికపై తీసు కు వచ్చేందుకు ఈ సింపోసియాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. టీం వర్క్ ప్రణాళిక నిధుల సేకరణ తదితర అంశాలను విద్యార్థి దశలో నేర్చుకోవచ్చని విద్యార్థులు వెల్లడించారు. ఇంజనీరింగ్ కళాశా లలోని మొత్తం ఎనిమిది విభాగాలలో సింపోజియాలు నిర్వహిస్తున్నారు. ఎలక్ట్రిక్ విభాగంలో టెక్నో నాన్స్,మెడిటెక్ పేరుతో బయోమెట్రిక్ ఇంజనీరింగ్, మేకరిన పేరుతో మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు, ఇన్ఫినిటీ పేరుతో కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు, ఇగ్నైట్ పేరుతో మైనింగ్ ఇంజనీరింగ్ విద్యార్థులు, నిర్మాణం పేరుతో సివిల్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థులు, ఆకృతి పేరుతో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీ రింగ్ విద్యార్థులు ఈ సింపోజియాలను నిర్వహిస్తున్నారు. రెండు రోజులపాటు కొనసాగే ఈ పోటీలలో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశం ఉండటంతో రాష్ట్రవ్యాప్తంగా పలు కళాశాలల విద్యార్థులు తరలివచ్చి యూనివర్సిటీలో నిర్వహిస్తున్న పోటీ లలో పాల్గొని, వారు తయారు చేసిన వివిధ రకాల ఇంజనీరింగ్ అంశాలపై నమూనాలను ప్రదర్శిస్తున్నారు.



## బెర్త్ అలాట్మెంట్‌ను సాధించుకున్న ఏసి ఎస్కార్టింగ్ స్టాఫ్

**నాయకులకు సన్మానం**

సికింద్రాబాద్, మార్చ్ 12 వాయిస్ టుడే ప్రతినిధి: రైల్వే బోర్డుతో దీర్ఘకాలంగా పోరాడి ఏసి ఎస్కార్టింగ్ స్టాఫ్‌కు బెర్త్ అలాట్మెంట్ సాధించడంలో కీలక పాత్ర పోషించిన ఎన్.ఎఫ్.ఐ.ఆర్ జనరల్ సెక్రటరీ ఎం.రాఘవయ్య ని, అలాగే సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘం జాయింట్ జనరల్ సెక్రటరీ భరణి భాను ప్రసాద్ ని ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఎలక్ట్రికల్ హెడ్‌క్వార్టర్స్ తరఫున నిర్వహించారు. కార్యక్రమంలో డివిజనల్ సెక్రటరీ ప్రభు రాజు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ విజయ్ కుమార్, వర్కింగ్ చైర్మన్ ప్రకాష్, అసిస్టెంట్ సెక్రటరీ నాగరాజు రెడ్డి, ఎక్స్ ఈ సి సి ఎస్ డెలిగేట్ జి. రాజేష్, డివిజనల్ యూత్ కోఆర్డినేటర్ సత్యనారాయణ, జోనల్ యూత్ కోఆర్డినేటర్ తిరుమలేష్, వైస్ చైర్మన్ ముస్తాక్, డబ్ల్యూసి మెంబర్ తోట శ్రీనివాస్, జిట్ట రవి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకత్వాన్ని అభినందిస్తూ సభ్యులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.



## మతసామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం

**ఎల్. వెంకటేశం రాజు**

సికింద్రాబాద్, మార్చ్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి): మతసామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం అని ఎల్. వెంకటేశం రాజు అన్నారు. బోయగూడా లోని బడే మజీద్ వద్ద టిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎల్. వెంకటేశం (రాజు) ఆధ్వర్యంలో రంజాన్ మాసం దీక్ష విరమించిన ముస్లిం సోదరులకు పండ్ల పంపిణీ ఇఫ్తార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ ఏసూరి సావిత్రి మహేష్ తో పాటు టిఆర్ఎస్ నాయకులు పాల్గొని మాట్లాడారు రంజాన్ మాసం స్నేహభావం, సేవాభావం, మానవతా విలువలను పెంపొందించే పవిత్ర కాలమని పాల్గొన్న వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సోదరులకు నాయకుల చేతుల మీదుగా పండ్లను తినిపించి ఉపవాస దీక్ష విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లంకరాజు, గజ్జల శీను, వెంకట్, శివకుమార్, రజాక్ బాయ్, అబ్బాస్ బాయ్, కరీం భాయ్, సల్మాన్ భాయ్, నామాల ప్రేమ్ కుమార్ వినయ్ పాల్గొన్నారు.

## ఎన్‌పీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా గవ్వల భరత్ కుమార్

**పార్టీని బలోపేతం చేసి యువతను రాజకీయాల్లోకి ఆహ్వానించాలని పార్టీ జాతీయ అధ్యక్షులు, మేఘాలయ సీఎం కొంద్రాడ్ సంగ్మా సూచన**

హైదరాబాద్, మార్చి 12: నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్ పీపి) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా గవ్వల భరత్ కుమార్‌ను పార్టీ జాతీయ నాయకత్వం నియమించింది. ఇప్పటి వరకు తెలుగు రాష్ట్రాలకు ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేసిన ఆయన సేవలను గుర్తించి ఈ కీలక బాధ్యతలను అప్పగించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. తెలంగాణలో పార్టీ కార్యకలాపాలను మరింత విస్తరించి ప్రజలకు చేరువ చేయడంలో గవ్వల భరత్ కుమార్ కీలక పాత్ర పోషిస్తారని పార్టీ నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. ముఖ్యంగా యువతను రాజకీయాల్లోకి తీసుకురావడంలో ఆయన చేసిన కృషి ప్రత్యేకంగా గుర్తింపు పొందింది.

గవ్వల భరత్ కుమార్ గతంలో బీసీ జాతీయ సంక్షేమ సంఘంలో కీలక బాధ్యతలు నిర్వహించారు. అలాగే బీసీ యువజన సంఘం, బీసీ విద్యార్థి సంఘాల్లో నాయకత్వం వహిస్తూ బీసీ వర్గాల హక్కుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు. యువత సమస్యలపై నిరంతరం స్పందిస్తూ పలు ఉద్యమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గవ్వల భరత్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన నేషనల్ పీపుల్స్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మేఘాలయ ముఖ్యమంత్రి కొంద్రాడ్ సంగ్మా, జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు జేమ్స్ సంగ్మా, జాతీయ ప్రధాన కార్యదర్శి పక్కా బాగే, జాతీయ యువజన సంఘం అధ్యక్షులు నీఖా నంక్ల తదితర నేతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని ఆయన తెలిపారు. తెలంగాణలో పార్టీ అభివృద్ధి కోసం అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ముందుకు సాగుతామని, ముఖ్యంగా యువతను రాజకీయాల్లోకి తీసుకువచ్చి కొత్త నాయకత్వాన్ని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని గవ్వల భరత్ కుమార్ పేర్కొన్నారు. ఈ నియామకంతో తెలంగాణలో నేషనల్ పీపుల్స్ పార్టీకి మరింత బలం చేకూరుతుందని పార్టీ నేతలు అభిప్రాయం వ్యక్తం చేశారు.








## తరుణ్ కటిక్ హత్యను ఖండిస్తూ ట్యాంక్‌బండ్ వద్ద క్యాండిల్ మార్చ్

**కాంగ్రెస్, ఇండీ అలయెన్స్ నాయకులు ఎందుకు స్పందించడం లేదు..**

**అన్ని రాజకీయ పార్టీలు ఖండించాలి ...**

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు...**

సికింద్రాబాద్, మార్చ్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి): హోళీ సందర్భంగా ఢిల్లీలో జరిగిన దారుణ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన యువకుడు తరుణ్ కటిక్ కు నివాళిగా హైదరాబాద్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఆర్య కటిక సంఘం, వివిధ దళిత సంఘాలు, విశ్వహిందూ పరిషత్, ఇతర హిందూ సంఘాలు ఈ క్యాండిల్ మార్చ్ నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు పాల్గొని మాట్లాడుతూ... తరుణ్ కటిక్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. హోళీ రోజున ఒక బాలిక పొరపాటున విసిరిన నీటి బెలూన్ రోడ్డుపై వెళ్తున్న బుర్ఖా ధరించిన మహిళపై పడిన ఘటనను కారణంగా చూపుతూ, జిహాదీ సిద్ధాంతాలకు ప్రేరితమైన కొంతమంది దుండగులు తరుణ్ కటిక్‌పై విచక్షణారహితంగా దాడి చేసి హత్య చేయడం అత్యంత దారుణమని అన్నారు. ఇటువంటి ఘటనలు సమాజాన్ని కలచివేస్తాయని, ఇలాంటి సంఘటనలు చోటుచేసుకున్నప్పుడు సమాజంలోని ప్రతి ఒక్కరూ స్పందించి ఖండించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెస్, ఇండీ అలయెన్స్ నాయకులు ఈ ఘటనపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించిన ఆయన, హిందూ దళిత యువకుడిపై దాడి జరిగి హత్య జరిగినప్పటికీ కొంతమంది కుహనా లౌకికవాదులు మౌనం పాటించడం బాధాకరమన్నారు. సమాజంలో ఎవరిపై దాడి జరిగినా సమానంగా స్పందించాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ పార్టీపై ఉందన్నారు. తరుణ్ కటిక్ హత్యకు పాల్పడిన దోషులపై కఠిన చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే మానవతా దృక్పథంతో ఈ ఘటనను అన్ని రాజకీయ పార్టీలు ఖండించాలని పిలుపునిచ్చారు.

## కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో ఎంపీ వద్దిరాజు సమావేశం



అనేక అనర్థాలు, ఎంతోమంది ఆత్మహత్యలకు కారణంగా మారిన "పారాక్వాట్ డైక్లోరైడ్"అనే గడ్డిమందును నిషేధించాల్సిందిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర వ్యవసాయ,రైతు సంక్షేమ శాఖల మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను కోరారు.ఎంపీ రవిచంద్ర ఢిల్లీలో గురువారం సాయంత్రం మంత్రి చౌహాన్ తో సమావేశమై గడ్డిమందు (పురుగుల మందు) వల్ల చోటు చేసుకుంటున్న అనర్థాల గురించి వివరించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి వినతిపత్రం సమర్పించారు.విషపూరితమైన ఈ గడ్డిమందుకు విరుగులేదని,చుక్క మింగినా ప్రాణాలు కోల్పోవాల్సిందేనని ఎంపీ రవిచంద్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయాన్ని వైద్యులు కూడా నిర్ధారించడం జరిగిందని మంత్రి చౌహాన్ దృష్టికి ఎంపీ రవిచంద్ర తీసుకువచ్చారు.ఈ పురుగుల మందును సుమారు 70 దేశాలు ఇప్పటికే నిషేధించడం జరిగిందని వినతిపత్రంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.ఈ విషపూరిత పురుగుల మందును నిషేధించి ఆత్మహత్యలు చోటు చేసుకోకుండా వెంటనే నిర్ణయం తీసుకోవలసిందిగా ఎంపీ వద్దిరాజు కేంద్ర మంత్రి చౌహాన్ కు విజ్ఞప్తి చేశారు.



## ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

హైదరాబాద్, మార్చి 12: : జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అక్క జన్మదినం సందర్భంగా గురువారం బర్కత్ పుర విక్రమ్ నగర్ లోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు గుమ్మడి క్రాంతి ఆధ్వర్యంలో అభిమానులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో శేఖర్, కార్తీక్, ఓంకార్, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.




## ఎంపీ వద్దిరాజు పార్లమెంటులో

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బొగ్గు శాఖ సంప్రదింపుల కమిటీ సమావేశంలో పాల్గొన్నారు.పార్లమెంట్ అనెక్స్ హాలులో గురువారం సాయంత్రం బొగ్గు గనుల శాఖ మంత్రి, సంప్రదింపుల కమిటీ ఛైర్మన్ జీ.కిషన్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర బొగ్గు సంస్థల్లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవలసిన అవసరాన్ని గురించి పలు సూచనలు చేశారు,సలహాలిచ్చారు.


# మంత్రి పొన్నంను మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ వడ్డెర సంఘం నాయకులు

**వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యాలని వినతి...**

**వడ్డెర లను బీసీ జాబితా నుండి తొలగించి ఎస్టీ జాబితాలో చేర్చాలి...**

**ప్రభుత్వం స్పందించకపోతే అసెంబ్లీని ముట్టడిస్తాం...**

**తెలంగాణ వడ్డెర సంఘం..**



సికింద్రాబాద్, మార్చి 12 వాయిస్ టుడే ప్రతినిధి: వచ్చే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో వడ్డెరలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, వడ్డెర కుల అభివృద్ధికి 1000 కోట్ల నిధులు కేటాయించాలని తెలంగాణ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలు మల్లు మంత్రి పొన్నం ప్రభాకర్ ని కోరారు. ఈ మేరకు గురువారం మంత్రి నివాసంలో పొన్నం ప్రభాకర్ ను తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. అభివృద్ధి కోసం వడ్డెర లను బీసీ జాబితా నుండి తొలగించి ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఎస్టి జాబితాలో చేరుస్తామని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల వడ్డెర సంఘం బహిరంగ సభలో ప్రకటించారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మహబూబ్నగర్ ఎంపీ గా ఉన్న సమయంలో వడ్డెర కులాన్ని ఎస్టి లో చేర్చాలని కేంద్రానికి లేఖ రాసారన్నారు. స్వరాష్ట్రం ఏర్పడ్డాక ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వడ్డెర కులాన్ని ఎస్టి లో చేర్చాలని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు బహిరంగ లేఖ రాశారనీ చెప్పారు. 2018 లో మెదక్ జిల్లా ముత్తంగి వడ్డెర సంఘం బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చుట కు అసెంబ్లీలో బిల్లు పెట్టి కేంద్రానికి పంపిస్తానని, వడ్డెర కులానికి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల బడ్జెట్ కేటాయిస్తానని బహిరంగ సభలో ప్రకటించారన్నారు. జూడో యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ అనేక బహిరంగ సభలో వడ్డెర కులాన్ని ఎస్టి జాబితాలో చేరు స్తామని ప్రకటించారన్నారు. కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టో 31వ పేజీ 5వ లైన్ లో వడ్డెర కులానికి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి సరిపడా నిధులు కేటాయిస్తామని మేనిఫెస్టోలో పొందపరిచారన్నారు. స్వరాష్ట్రం ఏర్పడ్డాక అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం వడ్డెర్లను ఏనాడు పట్టించుకోలేని కారణంగా కాంగ్రెస్ పార్టీని గెలిపించుకున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ వడ్డెర్ల ఓట్లను వేయించుకొని గెలిచి, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వడ్డెర్లకు, ఇచ్చిన హామీలను మర్చిపోయారని, వడ్డెర్ల అభ్యున్నత గురించి ఎక్కడ మాట్లాడిన దాఖలాలూ లేవనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రేపు జరగబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో వడ్డెర్ల గూర్చి ప్రస్తావించి, వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు, 1000 కోట్ల నిధుల కేటాయింపు జరపాలన్నారు. వడ్డెర కులాన్ని ఎస్టి జాబితాలో చేర్చుటకు అసెంబ్లీలో బిల్లు పెట్టి కేంద్రానికి పంపాలన్నారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా వడ్డెర్లందర్నీ కూడగట్టుకొని అసెంబ్లీ ముట్టడి చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు దేవరాజు, ఉపాధ్యక్షులు మంజుల నగేష్, రాష్ట్ర కార్మిక సంఘ ఉపాధ్యక్షులు కోడదల అంజయ్య, రంగారెడ్డి ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు కస్తూరి సత్యం, సలహాదారులు ఓర్సు వెంకటరావు, కార్యదర్శి ఓర్సు రాజు, వరికుప్పల శ్రీను, వడ్డెర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేం నరేందర్ రెడ్డి రాజ్యసభకు ఎన్నిక కావడం తెలంగాణకు గర్వకారణం

**– ఘనంగా సత్కరించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్**



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటం చేస్తూ పార్టీకి విశ్వసనీయ నాయకుడిగా గుర్తింపు పొందిన వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యునిగా నామినేట్ కావడం తెలంగాణకు గర్వకారణమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో వేం నరేందర్ రెడ్డి ని మిద్దెల జితేందర్ ఘనంగా సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజల కోసం నిరంతరం పని చేసిన నాయకుడిగా వేం నరేందర్ రెడ్డి ఈ గౌరవం దక్కడం సముచితమని అన్నారు. పార్లమెంట్‌లో రాజ్యసభ వేదికగా తెలంగాణ రాష్ట్ర హక్కులు, ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, అభివృద్ధి అంశాలపై వేం నరేందర్ రెడ్డి గారు గట్టిగా స్వరం వినిపిస్తారని పూర్తి నమ్మకం వ్యక్తం చేశారు. దేశ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను మరింత బలంగా ప్రతిధ్వనింపజేసే సామర్థ్యం ఆయనకు ఉందని తెలిపారు.

అలాగే ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ అగ్రనేత శ్రీమతి సోనియా గాంధీ రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యత్వం కల్పించడం పార్టీ తీసుకున్న గొప్ప నిర్ణయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశయాలను రాజ్యసభలో బలంగా ప్రతినిధ్యం వహిస్తూ రాష్ట్ర అభివృద్ధికి మరింతగా కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ తరపున మిద్దెల జితేందర్ వేం నరేందర్ రెడ్డి కి మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సేవాదళ్ ఉపాధ్యక్షులు వాజిద్ మైక్ ప్రధాన కార్యదర్శి బండిసురేందర్ కార్యదర్శిలు సంపత్ కుమార్ హమీద్ మైక్ రేణు కుమార్ ప్రకాష్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సత్కరించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ తెలంగాణ రాష్ట్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటం చేస్తూ పార్టీకి విశ్వసనీయ నాయకుడిగా గుర్తింపు పొందిన వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యునిగా నామినేట్ కావడం తెలంగాణకు గర్వకారణమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో వేం నరేందర్ రెడ్డి ని మిద్దెల జితేందర్ ఘనంగా సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజల కోసం నిరంతరం పని చేసిన నాయకుడిగా వేం నరేందర్ రెడ్డి ఈ గౌరవం దక్కడం సముచితమని అన్నారు. పార్లమెంట్‌లో రాజ్యసభ వేదికగా తెలంగాణ రాష్ట్ర హక్కులు, ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, అభివృద్ధి అంశాలపై వేం నరేందర్ రెడ్డి గారు గట్టిగా స్వరం వినిపిస్తారని పూర్తి నమ్మకం వ్యక్తం చేశారు. దేశ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను మరింత బలంగా ప్రతిధ్వనింపజేసే సామర్థ్యం ఆయనకు ఉందని తెలిపారు. అలాగే ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ అగ్రనేత శ్రీమతి సోనియా గాంధీ రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యత్వం కల్పించడం పార్టీ తీసుకున్న గొప్ప నిర్ణయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశయాలను రాజ్యసభలో బలంగా ప్రతినిధ్యం వహిస్తూ రాష్ట్ర అభివృద్ధికి మరింతగా కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ తరపున మిద్దెల జితేందర్ వేం నరేందర్ రెడ్డి కి మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సేవాదళ్ ఉపాధ్యక్షులు వాజిద్ మైక్ ప్రధాన కార్యదర్శి బండిసురేందర్ కార్యదర్శిలు సంపత్ కుమార్ హమీద్ మైక్ రేణు కుమార్ ప్రకాష్ శంకర్ పాల్గొన్నారు



## బీసీ సాధికారిత సంఘం బలోపేతంకై కమిటీల విస్తరణ

**త్వరలో గ్రామ స్థాయిలో సభ్యత్వ నమోదు**

**-- భారీ బీసీ మహాసభకు సన్నాహాలు**

వేములవాడ (వాయిస్ టుడే): వేములవాడలో బీసీ సాధికారిత సంఘం బలోపేతానికి కీలక చర్యలు చేపట్టారు. సంఘాన్ని గ్రామ స్థాయిలో మరింత పటిష్టం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ కమిటీలను విస్తరించి సుమారు 50 మంది నాయకులకు వివిధ పదవుల నియామక పత్రాలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం వేములవాడలోని బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో నిర్వహించగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ మరియు ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జీ పొలాస నరేందర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు బీసీ నేతలకు బాధ్యతలు అప్పగిస్తూ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ బీసీ సాధికారిత సంఘాన్ని గ్రామ స్థాయిలో మరింత బలపరచడమే లక్ష్యంగా కమిటీల విస్తరణ చేపట్టామని తెలిపారు. కమిటీలు పటిష్టంగా పనిచేస్తేనే బీసీల హక్కుల సాధన సాధ్యమవుతుందని అన్నారు. త్వరలో గ్రామ స్థాయిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి బీసీలను సంఘంలో భాగస్వామ్యం చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం బీసీల సమస్యలు, హక్కుల సాధన కోసం భారీ బీసీ మహాసభను నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించారు. పొలాస నరేందర్ మాట్లాడుతూ బీసీల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలు గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో చేసిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీల హక్కుల సాధన కోసం రాజకీయాలకు అతీతంగా భారీ బహిరంగ సభను నిర్వహిస్తామని తెలిపారు. "మేమెంతో నాకంత వాటా కోటా" అనే నినాదంతో ముందుకు సాగుతామని, "మా ఓట్లు మేమే వేసుకుంటాం -- మా సీట్లు మేమే దక్కించుకుంటాం" అనే లక్ష్యంతో బీసీల ఐక్యతను పెంపొందిస్తామని అన్నారు.

ఈ సందర్భంగా మెంగన మనోహర్‌ను రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం మీడియా ఇంచార్జీగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. వీరితో పాటు సుమారు 50 మందికి రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ కమిటీల్లో పదవులు ప్రకటించి వారికి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం బీసీ రాష్ట్ర నేతలు కొండ దేవయ్య పటేల్, పొలాస నరేందర్‌లు రాజన్న కండువాలతో వారిని ఘనంగా సన్మానించారు.



## దైవచింతన శాంతికి ఐకమత్యానికి ప్రతీక

### శ్రీ సీతారామ స్వామి దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేసిన తుంగతుర్తి రవి

మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, మర్చి12 : మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ 9వ డివిజన్ మేడిపల్లి పరిధిలోని సాయి ప్రియ నగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామ స్వామి (శివాలయం ఉ రామాలయం) దేవాలయ నిర్మాణ పనుల కోసం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి విరాళాన్ని అందచేశారు. ?గురువారం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను కలిసారు, ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయంగా రూ. 1,00,116/- (లక్షా నూట పదహారు రూపాయలు) అందజేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ,దైవ చింతన సమాజంలో శాంతిని, ఐకమత్యాన్ని పెంపొందిస్తుంది. సాయిప్రియనగర్ ప్రాంత భక్తుల చిరకాల వాంఛ అయిన ఈ ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యం కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆర్.వి ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుంది, అని పేర్కొన్నారు.?తమ పిలుపు మేరకు స్పందించి, ఆలయ అభివృద్ధికి సహకరించినందుకు దేవస్థాన కమిటీ సభ్యులు తుంగతుర్తి రవి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.



## మేడిపల్లి సాయిప్రియ నగర్ కాలనీలో సమస్యల పరిశీలన

### స్థానికులతో పర్యటించిన డిప్యూటీ కమిషనర్ శైలజ, తుంగతుర్తి రవి మరియు సీనియర్ నాయకులు.

మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, మర్చి 12 : మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్, 9వ డివిజన్ మేడిపల్లి పరిధిలో ఉన్న సాయిప్రియ నగర్ కాలనీలో డిప్యూటీ కమిషనర్ శైలజ పర్యటించారు.పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి మరియు కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు డీసీ శైలజ, కాలనీకి వారి మున్సిపల్ సిబ్బంది తో వచ్చి స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించారు.కాలనీలో అంతర్గత రహదారులు లేకపోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో అపరిశుభ్రమైన పరిస్థితులు నెలకొంటున్నాయని తెలిపారు. తాగునీటి సరఫరా మెరుగుదలతో పాటు వీధి దీపాల ఏర్పాటు చేయాలని కూడా కోరారు.ప్రజల సమస్యలను విన్న డిప్యూటీ కమిషనర్ శైలజ మాట్లాడుతూ, కాలనీలో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా రోడ్ల మరమ్మతులు,మంచి నీటి సరఫరా మరియు డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ పనులను ప్రాధాన్యత క్రమంలో చేపడతామని తెలిపారు. ప్రజా సౌకర్యాల మెరుగుదలకు మున్సిపల్ యంత్రాంగం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఈశ్వర్ రెడ్డి, ముదిగొండ రమేష్, యసారం నాగేష్, ూ. మాధవ రెడ్డి, చీ. రవి,దీ. భాస్కర్ రెడ్డి, చీ. అంజిత్ రెడ్డి, చీ. రాజ్ కుమార్,వీ. చంద్ర శేఖర్ రెడ్డి,మహిపాల్ రెడ్డి, ఖ. సుమన్ రెడ్డి,దీ.బాలు,ు.శ్రీకాంత్ రెడ్డి,ూ. సిద్ధ రెడ్డి, ూ. కమలాకర్,ఐ. గోవర్ధన్ రెడ్డి,ూ. సంజీవ రెడ్డి,వీ. కరుణాకర్,ు. రవీందర్ రెడ్డి,ు. రమేష్,దీ. అజయ్ బాబు,సందీప్ రెడ్డి,భారత్ రెడ్డి, ూ. కరుణాకర్ రెడ్డి,ఐ. రంజిత్ కుమార్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడిగా పొన్నం అశోక్ గౌడ్ గెలుపుపై సంబరాలు

కరీంనగర్ : హైదరాబాద్ : రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడిగా పొన్నం అశోక్ గౌడ్ విజయం సాధించిన సందర్భంగా కరీంనగర్ జిల్లా లీగల్ సెల్ చైర్మన్ కల్లేపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో జిల్లా కోర్టు న్యాయవాదుల సమావేశ మందిరంలో గురువారం మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ పొన్నం అశోక్ గౌడ్ గెలుపు కోసం కృషి చేసిన న్యాయ వాదులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా అశోక్ గౌడ్ భవిష్యత్తులో ఉన్నత పదవులు పొందాలని ఆశిస్తున్నామని అన్నారు. అనంతరం మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ బాధ్యులు భుక్య రజనీస్, కొత్త ప్రకాశ్, కొత్తకొండ శంకర్, సృజన్, గౌతం రాజ్, సీనియర్ న్యాయవాదులు పి ప్రభాకర్ రావు, కూర శ్రీనివాస్ రెడ్డి, బొమ్మ పవన్, పి సజన్, బి నర్సింహా రెడ్డి, టి పవన్, దేవ కిషన్, కే భూమయ్య, వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీలో ఏం జరుగుతోంది?

(వాయిస్ టుడే ప్రత్యేక కథనం)




హైదరాబాద్, మార్చి 12 (వాయిస్ టుడే): గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కీలకమైన శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రాజకీయాలు రోజురోజుకు వేడెక్కుతున్నాయి. ఇటీవల ఆ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు జరుగుతుండటం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అధికార కాంగ్రెస్ నుంచి మొదలుకొని బీజేపీ వరకు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు గులాబీ కండువా కప్పుకుంటుండటంతో అక్కడ బీఆర్ఎస్ కారు “ఓవర్ లోడ్” అయ్యిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

ఇంతకు ముందు బీఆర్ఎస్ తరపున ఎమ్మెల్యేగా గెలిచిన అరికెపూడి గాంధీ కాంగ్రెస్ పార్టీలో చేరిపోవడంతో శేరిలింగంపల్లి నియోజకవర్గం రాజకీయంగా మరింత ఆసక్తికరంగా మారింది. ఆయన పార్టీ మారిన తరువాత అక్కడ నాయకత్వాన్ని బలోపేతం చేయడానికి బీఆర్ఎస్ అధిష్టానం ప్రత్యేక దృష్టి పెట్టింది. జంపింగ్ ఎమ్మెల్యేల నియోజకవర్గాలపై ప్రత్యేక ఫోకస్ పెట్టిన బీఆర్ఎస్ హైకమాండ్, క్యాడర్‌ను బలోపేతం చేసే దిశగా చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఇంచార్జ్ బాధ్యతలను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు అప్పగించింది. ఆయన తన నియోజకవర్గం అభివృద్ధి పనులతో పాటు శేరిలింగంపల్లిలో కూడా పార్టీని బలోపేతం చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఇతర పార్టీలకు చెందిన నేతలను వరుసగా పార్టీలో చేర్చుకుంటూ జాయినింగ్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలోని ఇతర నియోజకవర్గాలతో పోలిస్తే ఇక్కడే అత్యధికంగా చేరికలు జరుగుతున్నాయన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది.

అయితే చేరికలు పెరిగిన కొద్దీ పార్టీలో అంతర్గతంగా కొంత గందరగోళ పరిస్థితి నెలకొన్నట్టు తెలుస్తోంది. తెలంగాణ ఉద్యమ కాలం నుంచి పార్టీలో పనిచేస్తున్న పాత నేతలు, క్యాడర్‌కు కొత్తగా చేరుతున్న నాయకులతో సమన్వయం లోపిస్తున్నదన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే టికెట్‌పై ఆశలు పెట్టుకునే నాయకుల సంఖ్య పెరుగుతుండటం వల్ల పరిస్థితి మరింత క్లిష్టంగా మారిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

ఇప్పటివరకు పార్టీలో చేరిన నేతలలో చాలామంది భవిష్యత్తులో ఎమ్మెల్యే టికెట్ దక్కుతుందనే ఆశతోనే బీఆర్ఎస్‌లో చేరినట్టు ఇన్‌సైడ్ టాక్ వినిపిస్తోంది. ఒకప్పుడు శేరిలింగంపల్లిలో ఎన్నిక ఏదైనా బీఆర్ఎస్ గెలుస్తుందనే ధీమా ఉండేదని, మళ్లీ ఆ ఉత్సాహం రావాలంటే నియోజకవర్గానికి పూర్తి స్థాయి ఇంచార్జ్‌ను నియమించాల్సిన అవసరం ఉందని పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు.

ఇటీవల బీజేపీని వీడి బీఆర్ఎస్‌లో చేరిన మాజీ కార్పొరేటర్ నవతా రెడ్డి నివాసానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెళ్లడం కూడా రాజకీయ చర్చలకు దారితీసింది. కొత్తగా పార్టీలోకి వచ్చిన ఆమెకు పార్టీ ఇంత ప్రాధాన్యం ఇవ్వడం వెనుక కారణం ఏమిటని పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. మరోవైపు నియోజకవర్గంలో సీనియర్ నాయకుడిగా పేరున్న మాజీ కార్పొరేటర్ సాయిబాబా తనకు ఇంచార్జ్ బాధ్యతలు వస్తాయని ఆశాభావంతో ఉన్నారు. ఉద్యమ కాలం నుంచి పార్టీకి సేవలు అందిస్తున్న తెలంగాణ ఉద్యమకారుడు చిర్రా రవీందర్ యాదవ్ కూడా ఎమ్మెల్యే టికెట్‌పై ఆశలు పెట్టుకున్నారు. అలాగే మాజీ కార్పొరేటర్లు నవతా రెడ్డి, సింధు ఆదర్శ్ రెడ్డి కూడా తమకే టికెట్ వస్తుందని చెప్పుకుంటున్నట్టు సమాచారం.

ఇలా ఒకే నియోజకవర్గంలో పలువురు నేతలు ఎమ్మెల్యే టికెట్ కోసం పోటీ పడుతుండటంతో బీఆర్ఎస్ క్యాడర్‌లో అయోమయం నెలకొన్నట్టు తెలుస్తోంది. తమను నియోజకవర్గంలో నడిపించే నాయకుడు ఎవరో స్పష్టత లేకపోవడం వల్ల కార్యకర్తలు కూడా ఎదురు చూపుల్లో ఉన్నారు. ఇక రానున్న రోజుల్లో బీఆర్ఎస్ అధిష్టానం శేరిలింగంపల్లి నియోజకవర్గానికి ఎవరిని అధికారిక ఇంచార్జ్‌గా నియమిస్తుందో, ఎమ్మెల్యే టికెట్ ఎవరికి ఇస్తుందో అన్నది ఆసక్తిగా మారింది. టికెట్ ఆశావహులను ఎలా సర్దుబాటు చేస్తుందన్నది కూడా రాజకీయంగా కీలకంగా మారనున్నది.

## ‘లైఫ్ లైన్ ఫౌండేషన్’ టీ-షర్టు ఆవిష్కరించిన డాక్టర్ కూరపాటి ప్రదీప్





ఖమ్మం, మార్చ్ 12 ( వాయిస్ టుడే) : ఖమ్మం నగరంలో సామాజిక సేవే లక్ష్యంగా ఏర్పాటైన ‘లైఫ్ లైన్ ఫౌండేషన్’ తన కార్యకలాపాలను ముమ్మరం చేస్తోంది. ఇందులో భాగంగా ఫౌండేషన్ సభ్యులు రూపొందించిన అధికారిక టీ-షర్టులను ప్రముఖ పిల్లల వైద్యులు, అభయ హాస్పిటల్ సీఈవో డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కూరపాటి ప్రదీప్ మాట్లాడుతూ.. యువత ఇటువంటి సేవా దృక్పథంతో ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. నిరుపేదలకు, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడంలో లైఫ్ లైన్ ఫౌండేషన్ ముందుండాలని ఆయన ఆకాంక్షించారు. సమాజంలో ఇటువంటి సంస్థల అవసరం ఎంతైనా ఉందని, ఫౌండేషన్ చేసే ప్రతి మంచి పనికి తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు. టీ-షర్టు ఆవిష్కరణ అనంతరం ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు షేక్ జానీ మియా మాట్లాడుతూ.. తమ సంస్థ ద్వారా భవిష్యత్తులో మరిన్ని వినూత్న సేవా కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. కార్యక్రమంలో షేక్ జానీ మియా (వ్యవస్థాపకులు, లైఫ్ లైన్ ఫౌండేషన్), షేక్ ఇమ్రాన్, షేక్ అమీర్, షేక్ మన్సూర్ అలీ, షేక్ జూల్ ఫీ కార్ అలీ, ఎండీ రహీం, షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మియాపూర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

## అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో మహిళలకు వినోదాత్మక పోటీలు, బహుమతులు

శేర్లింగంపల్లి : వాయిస్ టుడే : మియాపూర్ 240 డివిజన్ పరిధిలోని FCI కాలనీ పార్కులో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళల కోసం ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. శ్రీ అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ మరియు కార్యక్రమ నిర్వాహకుడు అట్టేపల్లి రామప్రభు సమక్షంలో ఈ వేడుకలు నిర్వహించబడాయి. ఈ సందర్భంగా కాలనీ మహిళలు, యువతులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా సందడి చేశారు. మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడం, సామాజిక ఐక్యతను బలపరచడం మరియు ఆరోగ్యకరమైన వినోదాన్ని అందించాలనే లక్ష్యంతో పలు వినోదాత్మక పోటీలను నిర్వహించారు. మ్యూజికల్ చైర్, ప్రొటెక్ట్ యువర్ బెలూన్,




ఫిల్ ది వాటర్ బాటిల్, తగ్ ఆఫ్ వార్ వంటి ఆటలు నిర్వహించగా మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో విజేతలకు మొదటి బహుమతిగా రూ.5,000 విలువైన గిఫ్ట్, రెండవ బహుమతిగా రూ.3,000 విలువైన గిఫ్ట్‌లు అందజేశారు. అలాగే పాల్గొన్న మహిళలందరికీ ప్రోత్సాహక బహుమతులు మరియు గుర్తుగా గిఫ్ట్‌లు అందజేశారు. ఈ సందర్భంగా అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ మహిళలు కుటుంబ వ్యవస్థకు మూలస్తంభాలని, వారి కృషి వల్లనే సమాజం సుస్థిరంగా నిలుస్తుందని అన్నారు. మహిళలకు సమాన అవకాశాలు, గౌరవం మరియు ప్రోత్సాహం లభిస్తే సమాజ అభివృద్ధి వేగంగా జరుగుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మహిళల సంక్షేమం కోసం ఇలాంటి సామాజిక కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జయంశంకర్, విజయ్, శంకర్, సురేష్, బాబ్జి, చంద్రిక, సువీణ సింధూర, రాజేశ్వరి, మానస, ప్రీతి, అరుణ, సుమలత, నర్మదతో పాటు FCI కాలనీ, చిరంజీవి నగర్, అమన్ కాలనీ, SR ఎస్టేట్స్, ుచీ నగర్, పోట్లపల్లి రెసిడెన్సీ, హేమదుర్గ అపార్ట్‌మెంట్స్ కమిటీ సభ్యులు, ARP టీమ్ సభ్యులు, కాలనీ మహిళలు, పిల్లలు మరియు నివాసితులు పాల్గొన్నారు. సుమారు 500 మందికి పైగా సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళల ఆనందోత్సాహాల మధ్య కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

# దళితవాదమే.. కాంగ్రెస్ పునాది

## మళ్లీ మేమే అధికారంలోకి వస్తాం

## టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



మనకొండూరు,మార్చి 12(వాయిస్ టుడే):దళితవాదం పునాదితోనే కాంగ్రెస్ పార్టీ నిర్మితమై ఉన్నదని అందుకే దళితుల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పని చేస్తున్నదని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు,శాసనమండలి సభ్యుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.గాంధీభవన్లో జరిగిన టిపిసిసి ఎస్సి సెల్ చైర్మన్ గా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పదవీ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఆది నుండి కాంగ్రెస్ పార్టీ దళితుల సంక్షేమానికి పాటుపడుతూ వస్తున్నదని,ఆ క్రమంలోనే రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తూ దళితుల పక్షపాతిగా పేరు తెచ్చుకున్నదని చెప్పారు.దళితులు కూడా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండడం వల్లనే ఇన్నాళ్లు కేంద్రాన్ని, రాష్ట్రాన్ని పాలించగలిగిందని ఆయన చెప్పారు.దళితులను విస్మరించే ఏ రాజకీయ పార్టీ కూడా మనుగడ సాధించదని ఆయన స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారం రేవంత రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలతోపాటు దళితులు సంతోషంగా ఉన్నారని,ఈ కారణంగానే వచ్చే ఎన్నికల్లో 100కు పైగా స్థానాలను గెలుచుకోవడం ద్వారా రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీలో ఎస్సీ విభాగం అత్యంత కీలక,ఈ విభాగాన్ని శక్తివంతంగా తీర్చిదిద్దే బాధ్యతను డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు అప్పగించామని ఆయన చెప్పారు.రానున్న రోజుల్లో దళితులకు అధిక ప్రాధాన్యాలు కల్పిస్తామని ఆయన చెప్పారు. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి దళితులు ప్రధాన భూమిక పోషించారన్నారు.ఆ క్రమంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా దళితుల అభినందికి పెద్దపీట వేస్తున్నారు.గతంలో ఎన్నడూ లేదు విధంగా నలుగురు ఎస్సీలకు మంత్రి పదవులు ఇచ్చిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు.రాష్ట్రంలో ఎస్సీ సెల్ ను బలోపేతం చేయడానికి కొత్త చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి పనిచేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని, పూర్తిస్థాయిలో అతనికి సహకరిస్తానని చెప్పారు.రాహుల్ గాంధీ రాజ్యాంగం చేత పట్టుకొని దేశవ్యాప్తంగా తిరుగుతుండటం వల్ల దళితులకు సామాజిక హోదా పెరిగిందన్నారు.రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే దళితుల లక్ష్యం కావాలన్నారు.దేశ ప్రజల ఆత్మగౌరవాన్నీ ప్రధాని నరేంద్ర మోదీ అగ్ర రాజ్యం అమెరికాకు తాకట్టు పెట్టారని అద్దంకి విమర్శించారు.ట్రంప్ చెబుతేనే గ్యాస్,పెట్రోల్,డీజిల్ కొనే దుస్థితికి మోడీ చేరుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు.టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ గా పదవి స్వీకారం చేసిన డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ దళితుల మధ్య సుహృద్భాన్ని భావాన్ని పెంచి వారి ఏకం చేసే లక్ష్యంగా పనిచేస్తానని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతోనే తాను ఎమ్మెల్యేగా,డీసీసీ అధ్యక్షుని కాగలిగానని,ఇప్పుడు కూడా ఎస్సీ సెల్ చైర్మన్ అయ్యానని వారి ఆశలు ఆశయాలను నెరవేర్చడమే కర్తవ్యంగా పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. దామాషా ప్రకారం ఎస్సీలకు 15 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు టిఆర్ఎస్ పాలనలో దళితులకు ఇచ్చిన అసైన్మెంట్ భూములను లాక్కున్నారని తిరిగి దళితులకు ఆ భూములను ఇప్పించాలని ఆయన కోరారు.అంతేకాకుండా అన్యాక్రాంతమైన భూములను స్వాధీనం చేసుకోవడానికి చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఎస్సీలకు ఉద్దేశించి ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆయన కోరారు.టిఆర్ఎస్ పాలనలో దళితులు తీరని అవమానాలు ఎదుర్కొన్నారని, ఉపముఖ్యమంత్రిగా ఉన్న రాజయ్యను ఉన్నఫలంగా బర్తరఫ్ చేసి ఆయనను మానసిక క్షోభకు గురి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయవాది జేబీ రాజు, బీసీ సంక్షేమం,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ఎమ్మెల్యేలు వేముల వీరేశం,తోట లక్ష్మీకాంత రావు, మందుల సామ్యేల్ ,శ్రీనివాస్ రెడ్డి, మేడిపల్లి సత్యం,నాగరాజు,మాజీ మంత్రులు మోత్కుపల్లి నర్సింహులు, గడ్డం వినోద్ వెంకటస్వామి మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య,పుష్పలీల, మాజీ ఎమ్మెల్యేలు ఆరెపల్లి మోహన్, సంపత్ కుమార్,ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ ప్రీతం,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు, జువ్వాడి నర్సింగరావు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.పాపయ్య, దళిత ఉద్యమ నేత ఆరేపల్లి రాజేందర్ పాల్గొన్నారు.



## మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట

### కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

బోయినపల్లి మార్చి 12 (వాయిస్ టుడే ప్రతినిధి): మహిళ సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కోటి మంది మహిళలు కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రం లో 20 లక్షలతో రెండు మహిళా సమైక్య సంఘం భవనాల నిర్మాణానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మహిళా దినోత్సవం పురస్కరించుకొని డి ఆర్ డి ఓ మచ్చ గీతతో పాటు ఎంపీడీవో జయశీలను, మహిళా సంఘ సభ్యులను ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించారు. అనంతరం ఏం ఎల్ ఏ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తున్నాయని తెలిపారు. మహిళలు సాధికారత సాధించే వరకు ప్రజా ప్రభుత్వం ఆడబిడ్డలకు అండగా ఉంటుందన్నారు. మహిళలు వారి కాళ్ల మీద వారు నిలబడేలా.. ఆర్థికంగా నిలబెడుతూ వ్యాపార రంగంలో నిలదొక్కుకునేలా చర్యలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని అందులో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని సంకల్పించారని తెలిపారు. అయితే గత ప్రభుత్వం మహిళా సంఘాలను పట్టించుకోకుండా, సభ్యులను కేవలం సమావేశాలకు మాత్రమే పరిమితం చేసిందని విమర్శించారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో మహిళా సంఘాలపై ప్రత్యేక దృష్టి సారించామని, ఇప్పటి వరకు మూడు సార్లు మహిళా సంఘాలు చెల్లించిన వడ్డీ మొత్తాన్ని వారి ఖాతాల్లో జమ చేశామని వెల్లడించారు. మహిళల సాధికారత కోసం మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం, గృహలక్ష్మి పథకం ద్వారా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సహాయం,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించే పథకం వంటి కార్యక్రమాలు ప్రజలకు ఉపశమనం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. అందజేశారు.ఈ కార్యక్రమం లో డి ఆర్ డి వో మచ్చ గీత, ఎంపీడీవో జయశీల ,ఏ ఏం సి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్,సర్పంచ్ నల్ల మోహన్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి,ఉప సర్పంచ్ మెరుపుల చందన,ఏ ఏ సి వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, మండల సమైక్య అధ్యక్షురాలు జలజ,ఏపీఎం పవన్,వ్యవసాయ అధికారి ప్రణీత పాల్గొన్నారు.

## 14న జరిగే అంజన్న ఆశీర్వాద యాత్రకు తరలిరండి

### ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్మికులకు జేఏసీ చైర్మన్ చాద ఆనంద్ పిలుపు



కరీంనగర్,మార్చి 12(వాయిస్ టుడే): భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు,కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఈనెల 14న చేపట్టనున్న కొండగట్టు అంజన్న స్వామి ఆశీర్వాద పాదయాత్ర లో కార్మికులంతా పాల్గొనాలని ఉమ్మడి జిల్లా కార్మిక జేఏసీ చైర్మన్ చాడ ఆనంద్ కోరారు. ఈ మేరకు చాడఆనంద్ మీడియాకు ప్రకటన విడుదల చేశారు.ఈ నెల 14వ తేదీ ఉదయం 7 గంటలకు కరీంనగర్ చైతన్యపురి సమీపంలోని మహాశక్తి ఆలయం వద్ద నుండి ఘనంగా ప్రారంభమై కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం వరకు జరుగుతున్న ఈ పాదయాత్రలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న భవన నిర్మాణ కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ పాదయాత్ర ద్వారా కార్మికుల ఐక్యత మరింత బలపడటంతో పాటు సామాజిక చైతన్యం పెంపొందించి ప్రజా సమస్యలపై అవగాహన పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్మికులు పాదయాత్రకు మద్దతు తెలుపుతూ కొండగట్టు ఆంజనేయ స్వామి వారి దివ్య ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు. కరీంనగర్ పట్టణంలో ఉన్న కార్మికులు మరియు కార్మిక సంఘాల నాయకులు ఉదయం మహాశక్తి ఆలయం వద్దకు చేరుకోవాలని, అలాగే మిగతా మండలాలు, గ్రామాలలో ఉన్న కార్మిక నాయకులు పాదయాత్రకు మార్గమధ్యంలో స్వాగతం పలుకుతూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా జేఏసీ చైర్మన్ చాడా ఆనంద్ ఈ ప్రకటనలో కోరారు.

## యువతను నాశనం చేస్తున్న డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు సమాజం మొత్తం ముందుకు రావాలి

### ఆర్డీఓ ఆర్ మహేశ్వర్ గారు

### డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ప్రచురించిన డ్రగ్స్ వ్యతిరేక కరపత్రం ఆవిష్కరణ




కరీంనగర్,మార్చి 12(వాయిస్ టుడే): యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న డ్రగ్స్,గంజాయి వంటి మత్తు పదార్థాలపై సమాజంలో విస్తృత అవగాహన అవసరమని జిల్లా ఆర్డీఓ ఆర్ మహేశ్వర్ అన్నారు.యువతలో డ్రగ్స్,గంజాయి మరియు ఆన్లైన్ బెట్టింగ్ వంటి సామాజిక అనర్థాలపై చైతన్యం కల్పించేందుకు డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ప్రచురించిన కరపత్రాన్ని ఆర్డీఓ మహేశ్వర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలి కాలంలో యువతలో మత్తు పదార్థాల వినియోగం పెరుగుతుండటం చాలా ఆందోళనకరమని తెలిపారు.చదువు,ఉద్యోగాలు మరియు మంచి భవిష్యత్తు కోసం కృషి చేయాల్సిన యువత కొందరు డ్రగ్స్,గంజాయి వంటి చెడు అలవాట్లకు బానిసలవడం సమాజానికి ప్రమాదకరమని అన్నారు.ఈ మత్తు పదార్థాలు యువత ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా వారి కుటుంబాల భవిష్యత్తును కూడా దెబ్బతీస్తాయని పేర్కొన్నారు.డ్రగ్స్ మరియు గంజాయి వ్యాప్తిని అరికట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని,అదే సమయంలో ప్రజల్లో అవగాహన కల్పించడం కూడా అత్యంత అవసరమని తెలిపారు.ముఖ్యంగా యువతలో చైతన్యం పెంచే కార్యక్రమాలు నిర్వహించడం చాలా ముఖ్యమని,ఈ దిశగా డివైఎఫ్ఐ జిల్లా కమిటీ చేపట్టిన ఈ అవగాహన కార్యక్రమం అభినందనీయం అని అన్నారు.అందరం కలిసి డ్రగ్స్ వ్యతిరేకంగా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి చెడు అలవాట్లకు దూరంగా ఉంచాలని తెలిపారు.సమాజంలో ఎక్కడైనా డ్రగ్స్ లేదా గంజాయి విక్రయాలు జరుగుతున్నట్టు తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని,యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యంగా, చైతన్యంతో దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆర్డీఓ మహేశ్వర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ పటేల్ ఉపాధ్యక్షులు భాస్కర్,రాజ్ కుమార్, సహాయ కార్యదర్శులు అశోక్,అరవింద్ నాయకులు విజయ్,అజేయ్,నవీన్, మహేష్ పాల్గొన్నారు.

## ప్రగతి ప్రణాళికలో ఉచిత వైద్య శిబిరం



బోయినపల్లి మార్చి 12 (వాయిస్ టుడే ప్రతినిధి) : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం విలాసాగర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి పరీక్షలు చేసి మందులు అందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం విలాసాగర్ గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సర్పంచ్ ఏనుగుల కనకయ్య అధ్యక్షతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్యాంపును ప్రారంభించడం జరిగింది. ఈ శిబిరంలో స్త్రీ రోగ, చిన్నపిల్లల, కంటి, దంత,ఎముకల, మరియు జనరల్ వైద్య నిపుణులు పాల్గొని ప్రజలకు వైద్య పరీక్షలు మరియు వైద్య సేవలు అందించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎనుగుల కనకయ్య ఉప సర్పంచ్ శైలజ,వార్డు సభ్యులు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు ప్రత్యేక వైద్యులు, ఇతర సిబ్బంది,ఆశ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు ఇట్టి క్యాంపులో పాల్గొన్నారు.

## అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించాలి : బైరెడ్డి కరుణాకర్ రెడ్డి



కరీంనగర్,మార్చి 12(వాయిస్ టుడే): అగ్రవర్ణాల పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అగ్రవర్ణాల పేదల సమితి రాష్ట్ర అధ్యక్షులు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. దేశంలో అగ్రవర్ణాల కోట 65 కోట్లు ఉన్నప్పటికీ వార్డులో దాదాపు 80 శాతం మంది పేదరికంలో జీవిస్తున్నారని స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఈఎడబ్ల్యూస్ కు ఎటువంటి రిజర్వేషన్లు ప్రభుత్వ ప్రయోజనాలు లేకుండా వివిధ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.తమ సమస్య పరిష్కారాల కోసం ఈడబ్ల్యుఎస్ కార్పొరేషన్ ను స్థాపించి రాజ్యాంగం హోదా కల్పించడం ద్వారానే అగ్రవర్ణాల జీవితాలు మెరుగుపడతాయని అగ్రవర్ణాల పేదల దుస్థితిని తీసుకుని పరిగణలోకి తీసుకొని ఈడబ్ల్యూఎస్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని బి రెడ్డి కరుణాకర్ రెడ్డి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల్ని కోరారు.ం

## బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా డిప్యూటీ మేయర్ సునీల్ రావు

### పార్టీ నాయకుల అభినందన



కరీంనగర్,మార్చి 12(వాయిస్ టుడే): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా కరీంనగర్ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ను నియమించిన సంధర్భంగా కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో సునీల్ రావుకు నాయకులు అభినందనలు తెలిపారు. బీజేపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ శాంతకుమార్, బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు మనోహర్ రెడ్డి,పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జ్ బోయినపల్లి ప్రవీణ్ రావు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



## శిక్షణ తరగతులు సరే.. ప్రధానమంత్రి మోదీ ఫోటో ఏది..?

### బిజెపి పార్లమెంట్ కన్వీనర్, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు.

కరీంనగర్,మార్చి 12(వాయిస్ టుడే): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లకు కరీంనగర్లోని కలెక్టరేట్ ఆడిటోరియంలో శిక్షణా తరగతుల్లో బిజెపి పార్లమెంట్ కన్వీనర్,50వ డివిజన్ కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అధికారుల తీరుపై తీవ్ర అసహనం,అసంతృప్తి వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లకు శిక్షణ తరగతుల సందర్భంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలో కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటోను పెట్టి ప్రధానమంత్రి నరేంద్ర మోది ఫోటో పెట్టకపోవడంపై అధికారుల తీరును ప్రవీణ్ రావు తప్పు పట్టారు. ఆయన మాట్లాడుతూ కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అధిక శాతంలో నిధులు అందిస్తుందని,స్మార్ట్ సిటీ కోసం వందల కోట్లు నిధులు అందించింది కూడా కేంద్రంలోని మోదీ ప్రభుత్వమేనన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహాయ సహకారాలు, అభివృద్ధి కోసం నిధులు నగర పాలక సంస్థకు అవసరమైనప్పుడు కేవలం ముఖ్యమంత్రి ఫోటో పెట్టి, ప్రధానమంత్రి ఫోటో పెట్టకపోవడం సరికాదన్నారు.కరీంనగర్ నగరపాలక సంస్థలో నేడు బిజెపి అధికారంలో ఉందని,దేశ ప్రధాని మోదీ ఫోటో కచ్చితంగా ఉండేవిధంగా అధికారులు ఇకనైనా చర్యలు తీసుకోవాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రధానమంత్రి హోదాకు తగిన గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందని,కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో జరుగుతున్న కార్యక్రమాల్లో కచ్చితంగా ప్రధాని మోదీ ఫోటో పెట్టాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.



## ఉపాధి హామీ కార్మికుల చెమటకు గౌరవం ఇవ్వాలి


### పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలి

### భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా కార్యదర్శి తొర్తి శ్రీనివాస్

కరీంనగర్,మార్చి 12(వాయిస్ టుడే): రూరల్ మండలంలోని చామనపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి కార్మికుల యొక్క సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ పేదల జీవనోపాధికి బలమైన ఆధారం అయిన గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా ప్రతి గ్రామీణ కుటుంబానికి సంవత్సరానికి 125 రోజుల ఉపాధి హామీ ఇవ్వాలని ప్రభుత్వం చట్టబద్ధంగా నిర్ణయించింది.ఈ చట్టం వల్ల లక్షలాది మంది పేద కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి.కానీ ప్రస్తుతం ఉపాధి హామీ కార్మికులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారు.పని చేసిన తర్వాత కూడా వేతనాలు నెలల తరబడి రావడం లేదు.పని ప్రదేశాల్లో తాగునీరు,నీడ విశ్రాంతి స్థలం,ప్రథమ చికిత్స వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలి.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు సమయానికి రాకపోవడం వల్ల పనులు ఆగిపోతున్నాయి.అదే విధంగా ఫేస్ గుర్తింపు కోసం పని కి ముందు,తర్వాత ఫోటో తీసి అప్లోడ్ చేయడానికి సిగ్నల్స్,సాఫ్ట్వేర్ ప్రాబ్లం వల్ల ఎన్నో సమస్యలు తలెత్తుతున్నాయి.ముదురుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని వేసవి భత్యం కూడా ప్రతి కార్మికునికి కల్పించాలి.అదేవిధంగా 125 రోజులు పనిని కల్పించే ఆలోచన కింద ప్రభుత్వానికి ఉన్నట్లయితే దానికి కావలసిన బడ్జెట్ ను ఏర్పాటు చేయాలని,ఈ విషయాన్ని కేంద్ర మంత్రులు,పార్లమెంట్ సభ్యులు చర్చించి కార్మికులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం 13 మార్చి 2026

## డివిజన్ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక



కరీంనగర్,మార్చి 12(వాయిస్ టుడే): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా స్థానిక కార్పొరేటర్ వైద్యులు అంజన్ కుమార్ 26వ డివిజన్ లో స్వయంగా పాల్గొని ప్రారంభించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాలపై 26వ డివిజన్ లో కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ ఆధ్వర్యంలో మురుగు కాలువలు (డ్రైన్) పరిశుభ్రన నిర్వహించారు.మార్చి 6 నుండి జూన్ 12 వరకు 26వ డివిజన్ లో అమలు కానున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమగ్ర దిశానిర్దేశం చేశారు.ఈ 99 రోజుల ప్రణాళికలో భాగంగా పరిసరాల పరిశుభ్రత నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ అధికారులు సానిటరీ ఇన్స్పెక్టర్ నవరత్నం రెడ్డి, జవాన్ కుమార్ పాల్గొని ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల అమలుపై చర్చించి సమీక్షించారు.



## సామాజిక సేవకు నిదర్శనం

### కొక్కెరకుంట పాఠశాలలో వాటర్ ప్యూరిఫైయర్ ఏర్పాటు

రామడుగు,మార్చి12(వాయిస్ టుడే): మండలంలోని కొక్కెరకుంట గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో 25 వేల రూపాయల విలువగల వాటర్ ప్యూరిఫైయర్‌ను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంతో పాటు అజిత్ రెడ్డి మరియు పబ్బతి శ్యాముకుమార్ రెడ్డి వారి సహకారంతో,యువజన అవార్డు గ్రహీత గజ్జెల అశోక్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ట్రైనర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపసర్పంచ్ వేముల కుమార్,మాజీ ఎంపీపీ జవ్వాజి హరిష్,బత్తిని అజయ్,వార్డు సభ్యులు గోల్లే రాజు,సిటిజన్ ఫోరం కమిటీ సభ్యులు బత్తిని రాజేశం, బత్తిని సత్యనారాయణ,సుదగోని రాజయ్య,జేరిపోతుల మహేష్,గజ్జెల నవీన్ కుమార్ పాల్గొన్నారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం చాలా అవసరమని,ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు గ్రామాభివృద్ధికి ఎంతో దోహదపడతాయని కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు తెలిపారు.పాఠశాల విద్యార్థులు మరియు కే.బాలకృష్ణారెడ్డి ప్రధానోపాధ్యాయులు,ఎండీ ముజీబ్ అహ్మద్,కే రమాదేవి, ఏ.జ్యోతి విద్యార్థులు ఈ సదుపాయాన్ని అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.




## గ్రామాల స్వయం సమృద్ధికి కృషి చేయాలి

**అభివృద్ధిలో సర్పంచుల పాత్రే కీలకం**

**బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం పాటుపడుదాం**

**గ్రామానికి సర్పంచ్ సుప్రీం**

**ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై అవగాహన పెంచుకోవాలి.**

**99 రోజుల కార్యాచరణలో భాగస్వాములవ్వాలి: కలెక్టర్ చిత్రా మిశ్రా**

కరీంనగర్,మార్చి 12(వాయిస్ టుడే):గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని విధులు బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించి గ్రామాల స్వయం సమృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా పిలుపునిచ్చారు.తిమ్మాపూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లాలోని సర్పంచులకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.వివిధ శాఖల అధికారులు హాజరై 99 రోజుల కార్యాచరణలో చేపట్టాల్సిన కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడుతూ 2018 పంచాయతీరాజ్ చట్టం ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పంచాయతీలకు వచ్చే నిధులు, ఆదాయ వ్యయాలు,ప్రభుత్వ పథకాల అమలు,ఆర్థిక నిర్వహణ తదితర అంశాలపై సర్పంచులకు పూర్తి అవగాహన ఉండాలన్నారు.ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపరిచేలా నాణ్యమైన విద్య వైద్యం అందించడంతోపాటు పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.పన్నుల వసూలుతో పాటు సొంతంగా ఆదాయం పెంచుకోవాలని సర్పంచులకు సూచించారు. ఆదాయం పెంపుపై దృష్టి పెట్టి గ్రామాల అభివృద్ధికి నిరంతరం పాటుపడాలని పేర్కొన్నారు.గ్రామపంచాయతీ సమావేశాలు గ్రామసభలు నిర్వహిస్తూ నిత్యం వార్డులను పర్యవేక్షిస్తూ సమస్యలు తెలుసుకుంటూ వాటిని పరిష్కరించాలని సూచించారు. బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం అందరం కలిసి కట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు సర్పంచులు వార్డు సభ్యుల సహకారంతోనే పేదలకు సక్రమంగా అందుతాయని పేర్కొన్నారు.గ్రామానికి సర్పంచి సుప్రీమ్ అని ఉద్ఘాటించారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ గ్రామాలను ప్రగతి పథంలో తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. పుట్టిన ప్రాంతానికి సేవ చేసే భాగ్యం లభించడం అదృష్టమని ఆ విధంగా భావిస్తూ గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్నారు.గ్రామాలను అభివృద్ధి చేసి పది తరాలకు గుర్తుండిపోయేలా సర్పంచులు పనిచేయాలన్నారు.గ్రామ సర్పంచులు అన్నీ తామై వ్యవహరిస్తూ ప్రజలకు భరోసా నింపాలన్నారు. ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం మాట్లాడుతూ సర్పంచులు అధికారులతో సమన్వయం చేసుకుంటూ గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# 40 డిగ్రీల ఎండ.. 40 కి.మీల పాదయాత్ర

**8 గంటల్లోనే కరీంనగర్ నుండి కొండగట్టుకు నడిచేలా బండి సంజయ్ ప్రణాళిక**

**అంజన్న ఆశీర్వాద యాత్రకు ఏర్పాట్లు సర్వం సిద్ధం**

**భాజా భజంత్రీలతో కనీవినీ ఎరగని రీతిలో సక్సెస్ చేసేందుకు స్థానిక నేతల సన్నాహాలు**

**14న పొద్దున్నే 6 గంటలకు కరీంనగర్ మహాశక్తి ఆలయం వద్దకు చేరుకోనున్న కేంద్ర మంత్రి బండి సంజయ్**

**దారి పొడవునా తాగునీరు,మజ్జిగ, పులిహోర అందించాలని స్వచ్ఛంద సంస్థల నిర్ణయం**

**రాజకీయాలకు అతీతంగా కొనసాగే “అంజన్న ఆశీర్వాద యాత్రలో” పాల్గొనేందుకు భక్త మండళ్లు,భక్తులు నిర్ణయం**

**10వ తరగతి పరీక్షలకు ఇబ్బంది లేకుండా క్రమశిక్షణతో పాదయాత్రను సక్సెస్ చేయాలని బండి సంజయ్ విజ్ఞప్తి**




కరీంనగర్,మార్చి 12(వాయిస్ టుడే): కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ “అంజన్న ఆశీర్వాద యాత్ర” పేరిట ఈనెల 14న జరపతలపెట్టిన “మహాపాదయాత్ర”కు ఏర్పాట్లు పూర్తయ్యాయి.కరీంనగర్ లో రేపు 38 నుండి 40 డిగ్రీల సెల్సియస్ మేరకు వాతావరణం వేడి ఉండబోతున్నట్లు వాతావరణ శాఖ చెబుతున్నప్పటికీ అవేవీ లెక్క చేయకుండా 8 గంటల్లో ఏకబిగిన 40 కి.మీల మేరకు కాలినడకన కొండగట్టుకు చేరుకునేందుకు బండి సంజయ్ సిద్ధమయ్యారు.పాదయాత్ర పొడవునా కొండగట్టుకు నడిచే వెళ్లే భక్తులకు ఇబ్బంది లేకుండా మంచి నీళు ..,మజ్జిగ,పులిహోర సహా అన్ని ఏర్పాట్లు చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు,భక్త మండళ్లు ముందుకు వచ్చాయి.ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నాయి.మరోవైపు మేము సైతం అంటూ రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ శ్రేణులు కరీంనగర్ బాట పట్టేందుకు సమాయత్తమయ్యాయి.ఈ నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందుల్లేకుండా “అంజన్న ఆశీర్వాద యాత్ర” సజావుగా సాగేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై ఈరోజు (గురువారం) సాయంత్రం కరీంనగర్ లో బీజేపీ నాయకులు సమావేశమయ్యారు. బీజేపీ సీనియర్ నేత డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి,కరీంనగర్,సిరిసిల్ల జిల్లాల ఇంఛార్జీ భండారి శాంతికుమార్,మోహన్ రెడ్డి,ఆయా జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపీ,పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ కుమార్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. పాదయాత్ర జరిగే ప్రాంతాల్లో పర్యటించారు.కొండగట్టు వద్దకు వెళ్లి ఏర్పాట్లను పరిశీలించారు. మరోవైపు “అంజన్న ఆశీర్వాద యాత్ర”కు స్వాగతం పలికేందుకు బీజేపీ శ్రేణులు సమాయత్తమయ్యాయి.ఈ నేపథ్యంలో కరీంనగర్ నుండి కొండగట్టు వరకు అడగడుగునా బండి సంజయ్ కు మంగళహారతులు,పూల జల్లులు,వీర తిలకంతో స్వాగతం పలికేందుకు ఆయా ప్రాంతాల ప్రజలు, మహిళలు,కాషాయ సైనికులు సిద్ధమయ్యారు.ఈ నేపథ్యంలో కరీంనగర్ నుండి కొండగట్టు వరకు పెద్ద ఎత్తున అలంకరణ చేసే పనిలో కాషాయ శ్రేణులు నిమగ్నమయ్యాయి.ప్రధానంగా 10వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలు జరుగుతున్నందున పాదయాత్ర సందర్భంలో రోడ్డుపై ట్రాఫిక్ జాం కాకుండా క్రమశిక్షణతో నడుస్తూ అంజన్న ఆశీర్వాద యాత్రను విజయవంతం చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కాషాయ శ్రేణులను కోరారు.అదే సమయంలో పాదయాత్రలో పాల్గొనే వారంతా ఈ14న శనివారం ఉదయం 6 గంటలకే మహాశక్తి ఆలయానికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా ఆధ్యాత్మిక భావన పెంపొందించేలా భక్తి పాటలు, డీజే సౌండ్,డప్పు సప్పుళ్లతో నభూతో నభవిష్యత్ అనేలా “అంజన్న ఆశీర్వాద యాత్ర”ను విజయవంతం చేయాలని బండి సంజయ్ కుమార్ కోరారు.అంజన్న ఆశీర్వాద యాత్రలో పాల్గొనే వారందరికీ ఆద్యంతం ఇబ్బందుల్లేకుండా భోజన,ఇతరత్రా సౌకర్యాలు కల్పించేందుకు భక్తమండళ్లు,స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చాయి.14న ఉదయం 6 గంటలకు కరీంనగర్ లోని మహాశక్తి ఆలయం వద్దకు బండి సంజయ్ చేరుకుంటారు.అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అక్కడికి చేరుకున్న కార్యకర్తలతో కలిసి కొండగట్టుకు కాలినడకన బయలుదేరుతారు. కొత్తపల్లిలో స్థానిక కార్పొరేటర్లు వాసాల రమేష్,వేముల కవిత చంద్రశేఖర్,హరిప్రసాద్ పాదయాత్రకు ఘన స్వాగతం పలుకుతారు.అక్కడి నుండి రామడుగు,వెదిర,కురిక్యాల మీదుగా గంగాధర చేరుకుంటారు. అక్కడే స్థానిక వీఏఎస్ ఫంక్షన్ హాలులో కాసేపు సేద తీరుతారు. కార్యకర్తలంతా అక్కడే మధ్యాహ్నం భోజనం చేస్తారు. అనంతరం వెంకటయ్యపల్లి,పూడూరు, దొంగలమర్రి,మీదుగా కొండగట్టు ఘాట్ రోడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడి నుండి నేరుగా అంజన్న ఆలయం వద్దకు వెళ్లి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుంటారు.



## ప్రభుత్వ వైద్య సేవల పై వివరించాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.**

**నేరెళ్ల పీహెచ్ సీ ఆకస్మిక తనిఖీ.**

తంగళ్లపల్లి, మార్చి 12 (వాయిస్ టుడే) ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి ప్రభుత్వ వైద్య సేవల పై వివరించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. తంగళ్లపల్లి మండలం నేరెళ్ల పీహెచ్ సీ ని కలెక్టర్ గురువారం ఆకస్మికం గా తనిఖీ చేశారు. ముందు గా వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, రక్త పరీక్షలు చేసే ల్యాబ్, మందుల గది, ఇతర గదులు, ఆవరణ పరిశీలించారు. వ్యాక్సిన్లు, మందుల నిలువ పై ఆరా తీశారు. రోజు ఆసుపత్రి కి ఎందరు రోగులు వస్తున్నారని, ఎందరు గర్భిణులు వైద్య సేవలు పొందుతున్నా రని ఆరా తీశారు. రోగుల తో మాట్లాడారు. వైద్య సేవల పై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు.. వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలపై అందరికీ అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని తెలిపారు. గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఎండాకాలం నేపథ్యంలో ప్రజలకు జాగ్రత్తలు తెలుపాలని సూచించారు. ఇక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

తొర్రూర్ మార్చి 12 (వాయిస్ టుడే) : పాలకుర్తి నియోజకవర్గం అన్ని గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పన కృషి చేస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వెలికట్టే గ్రామంలో ఐదు లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. గ్రామ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ పనులను ప్రారంభించినట్లు తెలిపారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నదని అన్నారు. ప్రజలకు సౌకర్యవంతమైన రహదారులు ఉండేలా సీసీ రోడ్లు నిర్మించడం ద్వారా గ్రామాల అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు..అలాగే గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బంధు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దీకొండ శ్రీనివాస్ గౌడ్, ప్రతి కంఠం దేవేందర్ రాజు, బసవపోయిన రాజేష్, మహేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సోమరాజు శేఖర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ పదవతరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం




సిరిసిల్ల, మార్చి 12 (వాయిస్ టుడే) రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల పురపాలక సంఘం అధ్యక్షురాలు జిందం కళా చక్రపాణి. మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుండి పదవ తరగతి వార్షిక పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేస్తూ అదే విధంగా వచ్చే సంవత్సరం 10వ తరగతిలోకి అడుగుపెట్టబోయే తొమ్మిదో తరగతి విద్యార్థులకు స్వాగతం తెలియజేస్తున్నామని అన్నారు.పదవ తరగతి అనేది జీవితంలో మన లక్ష్యాలను చేరుకోవడానికి తొలిమెట్టు లాంటిది ఖచ్చితంగా ఎన్ని పనులున్నా పక్కనపెట్టి ఎలాంటి మానసిక ఒత్తిడికి లోను కాకుండా ప్రతి ఒక్కరు కష్టపడి ఇష్టంగా చదివి పదవ తరగతిలో మంచి మార్కులు సాధించాలని రాష్ట్ర స్థాయి లో మంచి గుర్తింపుని సాధించి పాఠశాల కు ఉపాధ్యాయులకు సిరిసిల్లకు గర్వకారణంగా నిలవాలని విద్యార్థుల ను కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇంతకుముందు గీత నగర్ లో వారి సేవలందించి మంచి పేరు సాధించారు బదిలీ లో భాగంగా నెహ్రూ నగర్ పాఠశాలకు వచ్చారు వారు ఎక్కడున్నా విద్యార్థులను చైతన్య పరుస్తూ వారిని విజ్ఞానవంతులుగా తీర్చి దిద్దుతారు నెహ్రూ నగర్ పాఠశాల విద్యార్థులు కూడా చదువులో చాలా చురుకుగా కనిపిస్తున్నారు ఇంతకుముందు ఈ పాఠశాల పూర్వ విద్యార్థులు చాలా మంచి మార్కులు సాధించి ప్రశంసలు అందుకున్నారు ఇటు ఉపాధ్యాయులు అటు విద్యార్థులు ఇద్దరూ కలిసి ఈసారి నెహ్రూ నగర్ పాఠశాల పేరును రాష్ట్రస్థాయిలో నిలుపుతారని నేను విశ్వసిస్తున్నానని అన్నారు.అదే విధంగా వీడ్కోలు అనేది విద్యార్థి జీవితంలో ఒక భాగంగా ఒక విద్యాసంస్థల నుండి ఇంకో విద్యాసంస్థలకు వెళ్లడం సర్వసాధారణం అయినప్పటికిని మన పాఠశాలను మన ఉపాధ్యాయులను విడిచి వెళుతున్న బాధ ప్రతి ఒక్కరిలో ఉంటుంది అయినా మనం ఎక్కడ చదివిన సమాజంలో మంచి పేరు సంపాదించి సమాజానికి మన చేతనైన సహాయాన్ని అందించడమే మన చదివిన విద్యాసంస్థలకు మన గురువులకు నిజమైన గుర్తింపును తీసుకురావడం అవుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సభ్యులు ఎర్ర వెంకటరాజం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొప్ప దేవయ్య, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## రాజన్న ఆలయం లో ఉప ప్రధాన అర్చకులకు అసిస్టెంట్ కమిషనర్ టైం స్కేలు : ఈవో ఉత్తర్వులు

వేములవాడ, మార్చి 12 (రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం లో ఉప ప్రధానార్చకు లుగా పని చేయుచున్న అయిదుగురు ఉద్యోగులకు, అసిస్టెంట్ కమీషనర్ టైం స్కేలు మంజూరు చేస్తూ, ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి ఉత్తర్వులు జారీ చేశారు.అసిస్టెంట్ కమీషనర్ స్కేలు పొందిన వారి వివరములు: పారువెల్లి భాను -- ఉప ప్రధాన అర్చక, కేశన్నగారి శ్రీకాంత్ -- ఉప ప్రధాన అర్చక,చంద్రగిరి శరత్ -- ఉప ప్రధాన అర్చక,నమిలికొండ రాజేశ్వర శర్మ -- ఉప ప్రధాన అర్చక,కటుకూరి వెంకటయ్య -- ఉప ప్రధాన అర్చక (తమ్మల )ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధాన అర్చకులు ఈశ్వర్ , సురేష్ మరియు ఇతర ఆలయ అధికారులు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**